18/9/57

సంపుటము 11 సంచిక 281

Reg No, 45 Estd 1925

గోలకొండ పత్రిక

హైదరాబాదు బుధవారము 18—9—1957

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఎ.

4 పేజీలు 7 నయాపైసలు

పశ్చిమ పాకిస్థాన్ విభజన తీర్మానామోదం

లాహోర్, సెప్టెం 17 పశ్చిమ పాకిస్థాన్‌ను నాల్గయిదు స్వతంత్ర ప్రతిపత్తిగల రాష్ట్రాలుగా విభజించాలని కోరుతూ నేషనల్ అవామీ పార్టీకి చెందిన గులాం మహ్మద్ బహాదురీ మరో 9 మంది (రిపబ్లికన్లు కూడా ఉన్నారు) కలిసి తెచ్చిన తీర్మానం పశ్చిమ పాకిస్థాన్ శాసన సభలో 170 మంది అనుకూలంగా ఓటు చేయగా గెలిచింది, నల్గురే వ్యతిరేకించారు. సభ్యులసంఖ్య 205- తీర్మానాన్ని ఇద్దరు రాష్ట్రమంత్రులుకూడా బలపరచారు ఈ తీర్మానాన్ని వ్యతిరేకించిన ఒకే ఒక రిపబ్లికన్ పీర్జాదా పానఖాన్ యీనాడు పాకిస్థాన్ చక్రవర్తిగా ఇస్కిందర్ మీర్జా ప్రకటించుకోడమే తగి ఉంటుందన్నాడు

పాక్ సైనికసమీకరణ:విదేశీయాత్రికుని సాక్ష్యం

చండీగర్ సెప్టెం17 పాకిస్థాన్ లోనికి అమెరికా ఆయుధాలు,నిపుణులు అధికంగాచేర్చబడి సరిహద్దుల్లోనిలుపబడుతున్నారని మధ్యప్రాచ్య ఇండియా పాకిస్థాన్ దేశాలపర్యటనకై వచ్చిన పశ్చిమ జర్మనీయాత్రికుడు రీగాహోల్డుస్టీవెగ్(డస్సెల్ డార్ఫ్)తాను స్వయంగా చూసిన పాకిస్థాన్ సైనిక సమీకరణ చర్యలను వర్ణిస్తూ చెప్పాడు భారులు తీర్చి టాంకులు నవీన సైనికాయుధాల శకటాలు తనకు-బహుశా రక్షణచర్యగా కావచ్చు-కనిపించాయనీ అమెరికా నిపుణులు సైనిక స్థావరాలు నిర్మిస్తుంటే చూశాననీ ఏదో "చర్యకోసం" యీతయ్యారీ ఉద్దేశింపబడుతున్నట్లుఒక పాకిస్థాన్ లెఫ్టినెంట్ జనరల్ తనతో చెప్పాడనీ రీగాహోల్డు వెల్లడించాడు

1100644

బియ్యం, వడ్లపై కంట్రోలుధరలను నిర్ణయిస్తూ కేంద్ర ఉత్తర్వు

మున్ముందు లోటు బడ్జెట్లు తయ్యారీ వద్దు

రాష్ట్రాలకు కేంద్రార్థిక మంత్రి ఆదేశం: విదేశీ పర్యటనకు పయనం

అధికసహాయం రాష్ట్రాలకు లభించగలదని సూచన

న్యూఢిల్లీ సెప్టెం 17

రివెన్యూ పద్దులపై ఇకముందు లోటు బడ్జెట్లను తయారు చేయవద్దని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కేంద్రార్థిక మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి జాతియాభివృద్ధి కౌన్సిల్ స్థాయీ సంఘం సమావేశ సందర్భంగా ఆదేశించారు బడ్జెట్లను లోటుకు గురిచేయకుండా ఉండేందుకు ఫైనాన్స్ కమిషన్ భారీ సహాయాలిప్పించాలని సిఫారసులు చేస్తున్నదని కూడా ఆయన తెలిపారట

కేరళ ప్రభుత్వం బడ్జెటులో ఏ మాత్రం లోటును ప్రకటించకుండా తయారు చేయగలిగినందుకు ఆ సమావేశంలో శ్రీ టి-టి-కె అభినందనలు తెలిపారట కూడా

విదేశాలకు పయనం

"ఇండియాకు కావలసిన విదేశీ ద్రవ్యం 700 కోట్లు ఇదివరకే లభిస్తే, రెండో ప్రణాళిక పూరి కావడమేకాదు మూడో ప్రణాళికకూడా కొంత సహాయం లభించినట్లవుతుంది" అని శ్రీ టి టి కె నేడు విదేశీ పర్యటనకు బయలుదేరుతూ పాలం విమానాశ్రయంలో పత్రికటించారు

ఆయన బ్రిటన్, అమెరికా, కెనడా, పశ్చిమ జర్మనీల పర్యటనపై మేఘదూత్ విమానంలో బొంబాయి మీదుగా బయలుదేరారు అమెరికా రాయబారి, బ్రిటిష్ హైకమీషనర్, పశ్చిమ జర్మనీ రాయబారి కేంద్రమంత్రులు ఉన్నతాధికారులు వీడ్కోలు చెప్పారు. ఆయన గోధుమ రంగు దుస్తులు ధరించి బొత్తాము జెజ్జంలో గులాబి పువ్వును అలంకరించుకొని ప్రయాణమయ్యారు

మూడు నాళ్లలోగా మన ఆర్థిక పరిస్థితిని చక్కబరచుకోలేక పోతే ఇక పనాటికి విముక్తి ఉండదని కూడా శ్రీ టి టి కె నేడు హెచ్చరించి మరీ ప్రయాణ మయ్యారు

విలేఖరుల ప్రశ్నలకు జవాబులిస్తూ ఆయన అమెరికాలో యీ మధ్య జరిగిన శాసన చర్యలు భారత దేశాన్ని పరాలను తీర్చగల సహాయానికి అనుకూల పడతాయని భావించడంలేదనీ అదీకాక కొత్తవారిద్వారా అనేక రకాల సహాయం మనం పొందితేగాని నిలుండదనీ తన ప్రయాణం నిర్దిష్ట సూచనలు కలిగి ఉన్నదికాదనీ దొరికినంత దొరుకుతుందనే తత్వంతో వైజ్ఞానిక యాత్రగా బయలుదేరుతున్నాననీ వివరించారు విదేశాల్లోని ప్రయివేటు పెట్టుబడిదార్లు సహాయపడతామంటే తాను వద్దన బోననీ కాని ముఖ్యంగా తాను ఇండియా పట్ల స్నేహభావం ప్రదర్శిస్తున్న ప్రపంచ భాగాలకు వారితోను అధికారులతోనూ చర్చలు జరుపుతాననీ టి టి కె పేర్కొన్నారు

అమెరికా పర్యటన తర్వాత కెనడా ఆ పిమ్మట బ్రిటన్ వెళ్ళి అక్కడి నుండి పశ్చిమ జర్మనీలో నూతన ప్రభుత్వాన్నికూడా పరిచయపరచుకొని వస్తానని శ్రీ టి టి కె చెప్పారు మేఘదూత విమానంలో నేడు పరిశ్రమల మంత్రి శ్రీ మురార్జీ కూడా బొంబాయి వరకు ప్రయాణం చేశారు

బొంబాయిలో

ఢిల్లీనుండి బొంబాయి చేరిన శ్రీ కృష్ణమాచారి ఒక్క దమ్ము సీప్లేను కాంతా క్రజ్ విమానాశ్రయంలో విశ్రాంతిగైకొనియిరిండియా ఇంటర్నేషనల్ సూపర్ కాన్సటలేషన్ విమానంలో జూరిచ్ మీదుగా న్యూయార్క్ బయలుదేరి వెళ్ళారు బొంబాయిలో విలేఖరులతో మాట్లాడుతూ ఆయన రెండో ప్రణాళికకు అవసరమైన దేశీయ సంపత్తి విషయంలో ఏమాత్రం అందోళన చెంద నక్కరలేదనీ మన మీనాడు అనుసరిస్తున్న ఆర్థిక విధానం సఫలమైతే వచ్చే యేడు యీ పాటికి పరిస్థితి కాగు పడుతుందనీ ఆశాభావం వెల్లడించారు మరో ప్రశ్న కాయన జవాబిస్తూ నేను ఏ రకమైన ఆశలతోనూ పోవడంలేదు కాబట్టి ఏమి జరిగినా నిరాశను ఎదుర్కోడమంటూ ఉండదన్నారు

మీర్ అహ్మదలీఖాన్‌కు విజయవాడలో సన్మానం

విజయవాడ, సెప్టెం 17 (ఒ వి)

ఆంధ్రరత్న భవనంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసీ ఉపాధ్యక్షులు జనాబ్ మీర్ అహమ్మద్ అలీఖాన్‌కు విజయవాడ పట్టణ యువజన కాంగ్రెస్ తరపున 15 వ తేదీ సాయంత్రం సన్మానం జరిగింది, సన్మాన సభకు శ్రీ వేట భావయ్య (ఎం ఎల్ ఏ) అధ్యక్షత వహించారు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వాంద్రాశి పోతన్న పూలమాల వేసి అహ్మదలీఖాన్‌ను సత్కరించారు కార్యదర్శి శ్రీ బుద్ధా రాములు అహ్మదలీఖాన్ వంటి సత్పురుషులను గౌరవించడంలో గల ప్రాముఖ్యాన్ని వివరపరచారు పిళ్ళా వెంకట రత్నకవి సన్మాన పత్రం సమర్పించారు యువజన కాంగ్రెస్ అనుబంధ సంస్థలు కార్మిక, వాణిజ్య లారీ వర్కర్సు యూనియన్ మొదలు గాగల సుమారు 40 సంస్థలు పూలమాలలు వేసి సత్కరించాయి ఆజాద్ లైబ్రరీ తరపున పలువురు జాతీయ ముస్లిం సహోదరులు అలీఖాన్ గార్ని గురించి పుస్తకాలు పంచారు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు వంతులు, శ్రీ కాకాని వెంకటరత్నం డా॥ కె అచ్చమాంబ, కె రాధాకృష్ణరెడ్డిగారు, యువజనశాఖాధ్యక్షుడు గురించి పుస్తకాలు పంచారు అలీఖాన్‌గారు సముచిత రీతిని యువజనులకు ఆదేశాన్నిచ్చారు శ్రీ సుంకర కనకారావు వందన సమర్పణతో సభ ముగింపబడింది

స్థానిక స్వపరిపాలన శాఖ మంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి 21వ తేదీ రాత్రి ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీకి వెళ్తారు వారక్కడనుండి విమానంలో శ్రీనగర్ చేరి స్థానిక పరిపాలన కేంద్ర సంఘ తృతీయ సమావేశంలో పాల్గొని అక్టోబరు 1వ తేదీ మధ్యాహ్నం నగరానికి తిరిగి వస్తారు

కమ్యూనిటీ ప్రాజెక్టులు, ఎన్—ఇ—ఎస్ బ్లాకుల పరిశీలన సంఘం అధ్యక్షుడు బల్వంతరాయ్ మెహతా మధ్యప్రదేశ్ మంత్రి ఎస్- డి- శర్మ బొంబాయినుండి 18వ తేదీ హైద్రాబాద్ వస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలుజరిపి మరునాడు ఢిల్లీ వెళ్లుతారు

మణుగు రు.21.50 కన్న ఎక్కువ లేదు

కృష్ణా తూర్పు- పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆయారకాల ధాన్యాలకు అనువర్తింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17

దక్షిణాహార మండలంలో మిగులు రాష్ట్రంగాఉన్న ఆంధ్ర ప్రదేశ్‌లో మండలావధిదాటి ఆహార ధాన్యాల ఎగుమతులు జరగకుండాను రాష్ట్రంలో ధాన్యసేకరణకు సరసమైన స్థాయి కి ధరలను తగ్గించేందుకు ఉద్దేశించి కేంద్ర ప్రభుత్వం ఒక ఉత్తర్వు ద్వారా ఆంధ్ర ప్రదేశ్‌లోని బియ్యం, వడ్ల ధరలపై కంట్రోలును ప్రకటించింది

అత్యవసర వస్తువులచట్టం ప్రకారం జారీచేయబడిన యీఉత్తర్వులో కృష్ణా తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో నిర్ణీత రకాల బియ్యం, వడ్లు 10 మణుగులకు మించి ఆమ్మేసందర్భంలో అనుసరించవలసిన గరిష్ఠ ధరలు నిర్ధారింపబడ్డాయి

సన్నరకము ధాన్యంవిషయములో యీ నిర్ణీత ధరలు రు 1262 నుండి రు 14 25 వరకు వడ్ల విషయంలోను (మణుగుకు) రు 19 నుండి రు 21 50 వరకు బియ్యం విషయంలో మ ఉన్నాయి ముతక రకాలైతే వడ్లు ధర రు 11 87 నుండి రు 12 31 వరకు బియ్యంధర మణుగు రు 17 నుండి రు 18 50 వరకు ఉంచబడ్డాయి ఇతర రకాలను వడ్లు రు 11 69 నుండి రు 12 19 మధ్య బియ్యం రు 17 50 నుండి రు 18 25 మధ్య అమ్మాలని ప్రభుత్వం కట్టడిచేసింది

ఈధరలు సాధారణంగామంచిరకం ధాన్యం విషయంలో వర్తిస్తాయి ఈస్థాయికి దిగిపోయే రకాలవిషయములో ఉత్తర్వులెంట ప్రకటింపబడిన వేరే షెడ్యూలులో ఉదాహరించబడిన ధరలు వర్తిస్తాయి

రాష్ట్రములో ఆధికాహారోత్పత్తికి జపాన్ పద్ధతి పరిసాగు ఎంతో ఉపయుక్తమైందనీ గత ఏడాది 7 లక్షల ఎకరాల్లో అయితే యీయేడు 9 లక్షల ఎకరాల్లో జపాన్ పద్ధతి వ్యవసాయం అమలు జరుగుతున్నదనీ ద్వితీయ ప్రణాళికాంతానికి 22 లక్షల ఎకరాలకు యీపద్ధతి వర్తించగలదనీ ఇందువల్ల ఉత్పత్తిలో ఎకరాకు 15 మండి 33 శాతంవరకు ఆధిక్యం లభించిందనీ అధికార వర్గాలు చెబుతున్నాయి (యు పి ఐ)

కుటుంబ కమతాల నిర్ణయ విధానం

శాసనసభ్యుల వివిధ దృక్పథాలు

హైద్రాబాద్, సెప్టెం 17

తెలంగాణలోని భూసంస్కరణల్ని ఆంధ్రకు విస్తరింపజేయడమో, రద్దు చేయడమో జరగాలనే అభిప్రాయం శాసనసభ్యులలో కొందరికి ఉన్నట్లు తెలుస్తున్నది

మర్యాని నిషేధంవిషయంలోకూడలోగడయిట్టిఅభిప్రాయమే వెలిబుచ్చబడింది

రేపు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసనసభా కాంగ్రెసు పార్టీ కార్యవర్గాల సంయుక్త సమావేశం జరిగినప్పుడు భూసంస్కరణలపై నేముఖ్యంగా చర్చ జరుగుతుందని తెలుస్తున్నది పటాస్కర్ నివేదికకూడా చేపట్టబడుతుంది ఈ రాత్రి ఎ-వి-సి-సి కార్యవర్గం శ్రీ అబ్బూరి సత్యనారాయణ రాజు అధ్యక్షతన సమావేశమైనందల కమిటీలు, నియమావళి ఎన్నికలు మున్నగు సంస్థా గత వ్యవహారాలను చర్చించింది

ప్లానింగ్ కమిషన్ ఆదాయం పరిమితి ఆధారంగా కుటుంబ కమతంనిర్ణయించాలని నిర్దేశించినందున నిర్ణీత ఆదాయం ఆయా ప్రాంతాల భూమి స్వభావాన్నిబట్టి ఎన్ని ఎకరాలకు వస్తుందనే విషయాన్ని నిర్ణయించడమే ఇకజరగాలని శ్రీ పి-వినర్సింహారావు నేడు అన్నారు ఇదే అభిప్రాయాన్ని యింకా పలువురు శాసనసభ్యులు వెలిబుచ్చారు తెలంగాణలో అట్టి భూసంస్కరణలు ప్రవేశపెట్టబడినవనీ ఆ సంస్కరణలవల్ల భూస్వాములు మరింత భూమిని సంపాదించాలనే ఉద్దేశంపోయి, ఎక్కువ భూమిని ఉంచుకోవడం అక్రమం అనే భావం వర్ధిందనీ దానితోకామువ్యయంగా నేద్యం చేసుకొని ఎక్కువ వర్ధక తీసుకొని పనిచేయడానికి పరిపదేశభూమి ఉంచేచాలుననే అభిప్రాయం తెలంగాణ అంతటా వ్యాపించినదనీ వారు పేర్కొన్నారు

అయితే ఈ సంస్కరణలవిషయమై అంతిమ నిర్ణయం గైకొనేముందు అన్ని అంశాలనూ పరిశీలించి వాటి మంచిచెడ్డలనుబట్టి వ్యవహరించవలసి ఉంటుందని తునిరాజా శ్రీ కృష్ణరాజ బహద్దుర్ అన్నారు

ఆయా ప్రాంతాలలోని భూముల స్వభావాన్నిబట్టి భూమికమతాల నిర్ణయానికి మళ్ళీ ఒక సంఘాన్ని నియమించవలసి ఉంటుందని మాజీ శాసన సభ్యుడు, హైద్రాబాద్ ల్యాండ్ కమీషన్ సభ్యుడూ అయిన శ్రీ కె వి నారాయణరెడ్డి అన్నారు (మా-వి)

పటాస్కర్ నివేదికపై మంత్రివర్గ అసంతృప్తి

శ్రీ కామరాజనాడార్‌తో శ్రీసంజీవరెడ్డి చర్చల సందర్భంగా అనేకాంశాల పరిశీలనావసరం

హైద్రాబాద్, సెప్టెంబర్ 17

ఆంధ్ర-మద్రాసు సరిహద్దు సమస్యలపై పటాస్కర్ అనుబంధ నివేదికనుకూడా దృష్టిలో ఉంచుకొని యీ వేళ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చలు జరిగాయి రేపు రాష్ట్రశాసన సభ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గాల సంయుక్త సమావేశంలో పటాస్కర్ నివేదిక చర్చకు వస్తుంది

మొత్తానికి పటాస్కర్ నివేదికపై రాష్ట్ర ప్రభుత్వం అసంతృప్తి నే వ్యక్తపరిచినట్లు అభిజ్ఞ వర్గాలవల్ల తెలుస్తున్నది ముఖ్యంగా హోసూరును వదులు కొమ్మన్నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కటకట పడుతుంటే, ఆంధ్రప్రదేశ్‌కు మార్చవలసివచ్చే చెంగల్పట్టు జిల్లా 8 గ్రామాల్లోనూ ఉన్న అరనియార్ ఇరిగేషన్ ప్రాజెక్టును కోల్పోతామే అని మద్రాసు ప్రభుత్వానికి కించపట్టుకున్నదట ఈ ప్రాజెక్టు ఆంధ్ర ప్రదేశ్‌లోకివస్తే దీని క్రింది 13 గ్రామాలు మద్రాసురాష్ట్రంలోనే ఉండిపోతున్నాయి.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ నాడార్ జోనల్ కమిటీ సమావేశానికై హైద్రాబాదు కు 27వ తేదీన వచ్చినప్పుడు పటాస్కర్ నివేదికపై ఆయనతో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చర్చలుజరుపుతారు అరనియార్ ప్రాజెక్టును మద్రాసుకేవదిలి, కృష్ణగిరి తాలూకాలోని మరిన్ని గ్రామాలను ఆంధ్రకు మార్చడమూ లేదా యథాతథ స్థితిని అంగీకరించడమూ అను సూచనలు కూడా వీరి చర్చల్లో ప్రధాన పరిశీలనాంశాలు కాగలవను కుంటున్నారు

ఈ వేళ రాష్ట్ర మంత్రిమండలి సమావేశమైనప్పుడు సహకార అపెక్స్ బ్యాంకుకు 25 కోట్లబుడ్జాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వం రిజర్వు బ్యాంకుకు గ్యారంటీఇచ్చి గ్రామీణ క్రెడిట్ పద్దు క్రింద కేటాయించడానికి నిశ్చయించింది, ఢిల్లీలో జరిగిన చర్చలలో భూసంస్కరణలపై తెలివిడి అయిన అంశాలను ముఖ్యమంత్రి తోటి మంత్రులకు విశద పరిచారు

కొత్త పన్ను

ఐదున్నర కోట్ల లోటును బర్తీ చేస్తూ అసెంబ్లీ సమావేశాలప్పుడు ప్రతిపాదించిన కొత్త పన్నుల [illegible] కూడా మంత్రి మండలి చర్చలు జరిపింది కృష్ణా జిల్లాల డెల్టా భూముల పెంపు జరుగుతున్నది అర్థ సంవత్సరం చూస్తే బడ్జెట్ లోటులో వచ్చినట్ల స్మాల్ ద్వారా 9 కోట్లు అందులో [illegible]

కాని లోటు చాలకపోతే నే ఒక ప్రతినిధి [illegible]

ఫీల్డ్ మార్షల్ సోన్ గ్రాం ప్రధాని

వైదాయికన్‌ను యూనోలోని ప్రతినిధిగా కొత్త అధికారుల గుర్తింపు

బాంకాక్, సెప్టెం

థాయ్‌లాండ్ లో ఫీల్డ్ మార్షల్ సోన్ ప్రధాని బాంకాక్ తూర్పున 110 మైళ్ల దూరంలో తన కొమారుడు నౌకలో ఉన్న సాతాహిప్ [illegible] రానికి పలాయనం [illegible] వచ్చింది అక్కడినుండి పాలాప్ర యాణం [illegible] వైగాన్ పారిపోవాలని తలపెట్టాడు

సోన్ గ్రాం బ్రిటిష్ రాయబారినీ, కోరాడని ఒక వార్త ప్రచురింపబడింది గానిఅధికుండింపబడింది థాయిలాండ్ నేవల్ అమెరికన్ శిక్షకులు ఆధికారాగారాలను తగుల పెడుతుంటే బాంకాక్‌లోని అమెరికా రాయబారి ఆశ్చర్య నిలువ వలసిందిగా అడిగాడట

మాజీహోంమంత్రి పోలీస్ జనరల్ ఫాన్ శ్రియవాండ్‌ను థాయిలాండ్ మంది వెళ్లిపోవలసింది సుప్రీంకమాండర్ పరిక్ శాంతించాడట,

పరిస్థితి బాగు పడ్డన తరువాత తన మంత్రి వర్గాన్ని ప్రకటించి గురువారం నాడు ప్రస్తుతపార్లమెంటు రద్దుచేయ బడుతుందనీ [illegible] గ్రాంను కలుద్దామనుకున్నా ఆతనువారి అయ్యాడని, థాయిలాండ్ ప్రతినిధిగా [illegible] మంత్రి వైదాయికన్ మంత్రివర్గాలకారంవారుకూడగుర్తిస్తున్నట్లు తెలియబరిచామనీ వెన్నాపింగ్ కాని అరెస్టులు కాని ఉంటవనీ తానరత్ విలేఖరులతో చెప్పాడు (తొలివార్తలు రెండో పేజీలో-సం॥)

మజ్లిస్ అధ్యక్షతకు ప్రతివారికీ భయం

షూరాసమావేశానికి 40మందేహాజరు: రజ్వీ ఒకరిని సూచించినా ఆయన అంగీకరించలేదట

హైద్రాబాద్, సెప్టెంబర్ 17

మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ కార్యవర్గం యీవేళ సయ్యద్ ఖాసిం రజ్వీ అధ్యక్షతన జరిగిన సమావేశమైనప్పుడు 144 గురికి 40 మంది హాజరయ్యారు సమావేశానంతరం రజ్వీ విలేఖరులతో మాట్లాడుతూ మజ్లిస్ సంస్థ మున్ముందు కూడా పని చేస్తుందనీ శాసనాధ్యక్షుడొకనినామినేట్ చేశాననీ బొంబాయి మీదుగా కరాచీ ప్రయాణానికై తాను రేపు బయలుదేరేప్పుడు ఆపేరు వెల్లడిస్తాననీ అన్నాడు

మజ్లిస్ షూరా సమావేశంలో తన ప్రభావాన్ని చేయడానికి తానేమీ ప్రయత్నించలేదనీ గడచిన తొమ్మిదేండ్లలో హైద్రాబాద్‌లో ఏమిజరిగిందీ వారివారి అభిప్రాయాలను విన్నాననీ మజ్లిస్ నియమావళి ప్రకారము ఎన్నికలు జరిగి కొత్త అధ్యక్షుడు ఎన్నుకోబడేవరకూ పర్యాధికారాలతో తానొకనిని నామినేట్ చేసి అతని ఇష్టాయిష్టాలకు వదులుతున్నాననీ రజ్వీ వివరించాడు

ప్రభుత్వంచే పైర్ బ్రిగేడ్ వినియోగానికి గైకొనబడిన 'దారుస్సలాం'లోని మజ్లిస్ భవనాన్ని తిరిగి చట్టబద్ధ సంస్థయైన మజ్లిస్‌కు ఇచ్చివేయాలనీ దాన్ని మరే విధంగానూ వినియోగించరాదనీ అక్కడ మజ్లిస్ కేంద్ర కార్యాలయంమాత్రమే ఉండాలనీ రజ్వీ వాదించాడు కొందరు హైద్రాబాదులోనే ఉండిపొమ్మన్నారు గాని తానుమాత్రం పాకిస్థాన్ వెళ్లిపోవడమే మంచిదన్న విషయం వారికి విపులపరిచానంటూ రజ్వీఅక్కడైనాముందు తన కుటుంబ పోషణకు సంబంధించిన ఆర్థికాంశం చూసుకున్న తర్వాతనే రాజకీయ విషయములు ఆలోచిస్తానన్నాడు పాకిస్తాన్‌లో ఎవరు ఎప్పుడు ఏపరిస్థితిలోఉంటారో ఊహించరానంత వేగంగా రాజకీయాలు తలక్రిందులవుతుంటున్నాయనీ తానక్కడ న్యాయవాద వృత్తి నవలంబిస్తాననీ చెబుతూ రజ్వీ రాజకీయవేత్తలు పంథాలు మార్చడంచూస్తుంటే తనకు ఖీరంతా జేబు రాజకీయాలు ప్రారంభించారా అనిపిస్తున్నదన్నాడు

రజ్వీ ఒక స్థానిక న్యాయవాదిని మజ్లిస్ అధ్యక్షతకు సూచించగా ఆయన అంగీకరించలేదని అందువల్లనే ఆఖరుక్షణంవరకూ నామినేషన్‌ను వాయిదావేశాడనీ యు పి ఐ విలేఖరి వ్రాస్తున్నాడు

చిత్తూరుజిల్లా చంద్రగిరి

తాలూకాలోని మామండూరు గ్రామాన్ని అనారోగ్య ప్రదేశంగా ప్రకటిస్తూ ప్రభుత్వం చేసిన ఉత్తర్వులు జూన్ 6వ తేదీనుండి మరో సంవత్సరం వర్తిస్తాయి

బ్రిటిష్ మంత్రివర్గ పునర్నిర్మాణం

మంత్రివర్గ సంఖ్యాబలం 17 నుండి 19కి హెచ్చింపు

లండన్ సెప్టెం 17

త్వరలో కన్సర్వేటివ్ పార్టీ అధ్యక్షుడు కాగలడను కోబడుతున్న 50 ఏండ్లలార్డు హెయిల్‌శాంను కాన్సిల్ కు లార్డు ప్రెసిడెంటుగా నియమించడంతో బ్రిటిష్ మంత్రివర్గంలో కొన్ని మార్పులు తేబడినవి

లార్డు సాలిస్బరీ రాజీనామాతో అపదవికి దిగిన లార్డు హాలం లార్డ్స్ సభకు నాయకుడుగా ఉంటారు లార్డు [illegible] ఉంటాడు

ప్రస్తుత విద్యామంత్రి స్థానంలో ఒకప్పుడు పవర్ మంత్రిగా ఉన్న జిఆోఫెరీ లాయిడ్ నియమించబడినారు

వ్యాపారమంత్రి డెరిక్ వాకెస్మిత్ జబ్బుపడిన డెన్నిస్ లాన్సర్ స్థానంలో ఆరోగ్యమంత్రిగానియమించబడినారు

మంత్రివర్గ సంఖ్యాబలం 17 నుండి 19కి హెచ్చించబడింది జిఆెఫెరీ లాయిడ్‌గాక వేమూస్టర్ జనరల్ రీజినాల్డు మౌల్డింగుకూడ మంత్రిగా నియమించబడినాడు ఆరోగ్యశాఖకు పార్లమెంటరీ కార్యదర్శిగా ఆర్ హెచ్ థోమ్సన్ నియమించబడినారు

సర్దార్ హుకుంసింగ్ రాక

రెండు రోజుల పాటు హైద్రాబాదులో మకాం

హైద్రాబాద్, సెప్టెం 17

లోకసభ డిప్యూటీ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ నేటి ఉదయం హైద్రాబాద్‌కువచ్చారు- వీరు లేక్ వ్యూ గెస్టు హౌస్‌లో మకాం చేస్తున్నారు-

ఇక్కడి కొందరు కాంగ్రెస్ వారు లపై చేయబడిన ఆరోపణల విచారించుటకై వీరిని కాంగ్రెస్ హైకమాండ్ పంపివేసి- రెండు రోజుల పాటు శ్రీ హుకుంసింగ్ హైద్రాబాద్‌లో ఉంటారు-

గుంటూరు ట్రావలర్స్ బంగళా

గుంటూరు, సెప్టెం 17

గుంటూరులోని మున్సిపల్ ట్రావలర్స్ బంగళాను గుంటూరు మహిళా కళాశాల వసతి గృహంగా ఉపయోగించే నిమిత్తం ఆ కళాశాల ప్రిన్సిపాల్‌కు అప్పగించాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది స్థానికంగా ఉన్న జిల్లా పోలీసు సూపరింటెండెంటు బంగళాను ఇన్స్పెక్షన్ బంగళాగా మార్చి పర్యటనపై వచ్చే అధికార్లు బసచేయడానికి ప్రభుత్వం ఉద్దేశించింది

ప్రముఖ నాస్తికులు గ్రామరాజ్యఉద్యమ నిర్మాతల్లో ఒకరు అయిన శ్రీ గోరా కృష్ణదేవరాయాంధ్రభాషా నిలయంలో వినోబా గాంధీ జయంతి ఉత్సవ సమితివారు ఏర్పాటుచేసిన బహిరంగ సభలో 19వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు ఉపన్యసిస్తారు సభకు శ్రీ చుండి జగన్నాథంగారు అధ్యక్షత వహిస్తారు

కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపన

స్థాపనావశ్యకత చాలా కలదని వ్యవసాయశాఖ డైరెక్టర్

హైదరాబాద్, సెప్టెం 17

వ్యవసాయశాఖ డైరెక్టర్ ఇ కె నాయుడు ఆంధ్రప్రదేశ్‌లోని కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనావశ్యకత చాలా కలదని తెలిపారు

"మనకు ఎరువుల అవసరం చాలా కలదు, సింద్రీ ఫ్యాక్టరీ గరిష్ఠ ప్రమాణంలో ఎరువుల ఉత్పత్తి చేస్తున్నది ఇందుకు 5 లక్షలటన్నులఎరువులుఉత్పత్తి అవుతున్నాయి ఆంధ్రకు కావలసిన ఎరువులు 1 4 లక్షల టన్నులు, సింద్రీ మండి 89వేల టన్నుల ఎరువులు తెప్పించు కొంటున్నాము ఇంకా మున్ముందు మనకేకాక దేశానికి రసాయనిక ఎరువుల అవసరం పెరగవచ్చును, అని పత్రికా ప్రతినిధులకు నాయుడుగారు తెలిపారు

జపాన్ పద్ధతి పరిసాగుకు రోజురోజుకూ ఎక్కువ ప్రాచుర్యం లభిస్తున్నదని ఇందువల్ల ఎక్కువ ఫలసాయం లభిస్తున్నదని వీరు సూచించారు ఈ నెల 27 నుండి 30 వరకు ఈశాఖ అధికారుల సమావేశం జరుగ గలదని, అందు రెండవ ప్రణాళిక అమలు మేరకు అధికార వికేంద్రీకరణగూర్చి ఆలోచింపబడుతుందని తెలిపారు

అక్టోబర్ 8వ వారంలో మార్కెటింగ్ కమిటీల మరో సమావేశం జరుగుతుంది ఇందుపూర్తి ఆంధ్ర ప్రదేశ్‌కు ఒకే వ్యవసాయ ఉత్పత్తుల చట్టం ఏర్పాటుచేసే విషయం పరిశీలింపబడుతుంది

పాలేరు- వైరా ప్రాంతాలలో తకావీ బకాయల వసూలు

మంత్రులవద్దకు తాలూకా కాంగ్రెసు కార్యదర్శి రాయబారం

హైద్రాబాద్ సెప్టెం 17

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి హీరాలాల్ మోరియా, ఖమ్మంజిల్లా వెనుకబడిన తరగతుల సంఘ ప్రధాన కార్యదర్శి చింతల రాములు గారలు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖమంత్రి శ్రీ వి నరసింగరావుగారిని ఇతర మంత్రులను కలసి తకావీ బకాయల వసూలులో పాలేరు వైరా ఇతర తాలూకాల రైతులు పడుతున్న ఇబ్బందుల వివరించారు రెవెన్యూ అధికారులు ఈ బకాయల వసూలుకై వత్తుళులను వ్యవసాయ పరికరాలు గూడా జప్తు చేస్తున్నారని నివేదించారు వీరు తెలిపిన అంశాల పరిశీలించి మంత్రులు అవసరమైన చర్యలు తీసుకొనగలమని అన్నారు

నిజామాబాద్‌లో 5 గురి అరెస్టు

నాందేడ్, ఉస్మానాబాదులలో జరిగిన దొంగతనాల సందర్భంగా

హైద్రాబాద్, సెప్టెం 17

బొంబాయి రాష్ట్రానికి చెందిన ఉస్మానాబాద్, నాందేడ్ జిల్లాలలో జరిగిన దొంగతనాల సందర్భంగా నిజామాబాద్ పోలీస్ గత శుక్రవారం షేక్ పోలి మరొక నలుగురిని అరెస్టు చేసినది ఈ అయిదుగురు ఒక దొంగల ముఠాలోని వారట ఈ ముఠాకు చెందిన 8 మంది ఇంకా పోలీసులకు పట్టుపడవలసి ఉన్నది

సెంట్రల్ రేంజి స్థానిక పరిపాలన

ప్రాంతీయ ఇన్స్పెక్టర్ కార్యస్థానాన్ని విజయవాడలో [illegible] దానికి ప్రభుత్వం ఆదేశించి

లోకసభ స్పీకర్ శ్రీ అనంత

భీమవరంలో తొలిసారిగా స్త్రీల గ్రామరాజ్య శిబిరం

హైద్రాబాద్

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో తొలిసారిగా స్త్రీల శిబిరం అక్టోబర్ [illegible] జరుగుతుంది [illegible] ప్రసాద మూర్తి [illegible] నిర్వహించే [illegible] మంది స్త్రీలు [illegible] కు సుంగమతిరావు [illegible] శ్రీ గోరా, శ్రీ [illegible] కర్ (మధ్యప్ర[illegible] గిస్తారు అక్టోబర్ [illegible] కర్జీ అంత్యోదయ [illegible]

అన్నిరకముల
బట్టలు
మరియు
స్టేన్‌లెస్ స్టీల్ పాత్రలు
వి.బాలయ్య అండ్ సన్స్
కాచిగూడ రోడ్, హైద్రాబాదు. వి.పి
ఫోన్: 2430

టూర్పు పాకిస్థాన్ ముఖ్యమంత్రికి అంబర్ చర్ఖా బహుమతి

ఢాకా సెప్టెం 17

టూర్పు పాకిస్థాన్ ముఖ్యమంత్రి అతవుర్ రహమాన్‌ఖాన్‌కు భారత ప్రభుత్వం తరపున ఒక అంబర్ చర్ఖా బహూకరింప బడింది

బహుమతిని స్వీకరిస్తూ అతవుర్ రహమాన్‌ఖాన్ పాకిస్థాన్ త్వరలోనే కుటీర పరిశ్రమలకు విస్తృత సౌకర్యాలు కల్పించడంద్వారా కొనుగోలు సామగ్రి విషయంలో స్వయం సమృద్ధిని సాధిస్తుందన్నాడు టూర్పు పాకిస్థాన్ ప్రజలకు కుటీర పరిశ్రమలంటే బహు ఇష్టం అందువల్ల జీవన ఆదాయాన్ని సాధించుకోగల సాధారణ ప్రక్రియగా పనికి వచ్చే అంబర్ చర్ఖాను వారు వ్యాప్తికి తెచ్చి తద్వారా గ్రామాల్లోని వేలాది స్త్రీ కుటుంబాలకు జీవనోపాధి కల్పించుకోగలరని అలా చిన్నరకం పరిశ్రమలు ఇక్కడ అభివృద్ధికాగలవని అతవుర్ రహమాన్ అన్నాడు

ఆలిండియా స్పీకర్ల సమావేశం

జయపూర్ సెప్టెం 17

సభ స్పీకర్ శ్రీ అనంతశయన అయ్యంగార్ అధ్యక్షతన అక్టోబరు తేదీల్లో యిక్కడ స్పీకర్ల సమావేశం జరుగు శాసనసభల స్పీకర్లు ఎగువ సభాధ్యక్షులు హాజరవుతారు

ఈ నెల 18న శాసనసభల కార్యదర్శుల సమావేశమొకటికూడా జరుగు

సమావేశ సందర్భంగా పార్లమెంటు భవనాలమీద ఒక సెమినారు జరుగుతుంది ఇందు ఎం—ఎల్—ఎ లు పార్లమెంటరీ ప్రొసీజర్లు న్యాయస్థానాలు ముఖ్య పోరులుకూడా

సర్వోదయ సమ్మేళనం

సర్వోదయ కార్యకర్తలు పెద్ద పెద్ద వారు కొన్ని గ్రామాలకు వచ్చిపోయినప్పటికీ భూస్వాములయందు పరివర్తనం కాలేదే, యిక భూదానోద్యమ ప్రభావము యేమిటని కొందరంటున్నారు ఇంతకంటె అజ్ఞానంతోకూడిన ప్రశ్న మరొకటి లేదు కేవలం భూస్వాముల పరివర్తనమీద ఆధారపడిన ఉద్యమం కాదిది సమాజంలోనివారంతా పరివర్తన పొంది చిన్న—పెద్ద యాజమాన్యపు భావాలన్నీ తొలగిపోవలెను అందరితో బాటు భూస్వాముల పరివర్తనం కాక యేమవుతుంది ?

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1957 సెప్టెంబరు 18 బుధవారము

హేవళంబి సం॥ భాద్రపద బ॥ నవమి రా 7 50 అర్ధ్రి రా 7-38 వర్జ్యం లేదు (శాలివాహన శకం 27-6-1879) 1957 సెప్టెంబరు 18 బుధవారము

ఐక్యరాజ్యసమితి దౌర్బల్యము

ప్రస్తుతము ఇండో-చైనా రాజ్యాలలో పర్యటించుచున్న భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌గారు ఒకానొక ప్రసంగములో ఐక్యరాజ్యసమితి దౌర్బల్యమును గూర్చి ప్రస్తావించినట్లు వార్తలు తెలుపుచున్నవి ఈ దౌర్బల్యమునకు కారణాలను డా॥ రాధాకృష్ణన్ తమ ప్రసంగములో చక్కగా వివరించియున్నారు మన ఉపరాష్ట్రపతి చేసినవివరణను ప్రపంచరాజ్యాలు విశేషించి అగ్రరాజ్యాలు ప్రత్యేకముగా గమనించుట అవసరము ఐక్యరాజ్యసమితి చరిత్రను పరిశీలించినపుడు గడచిన కొన్ని సంవత్సరాలలో కొన్ని వ్యవహారాలలో యీ దౌర్బల్యము ప్రదర్శితమైనట్లు స్పష్టముగా కనపడుచున్నది కొన్ని సమస్యలను గూర్చి ఐక్యరాజ్యసమితి గావించిన తీర్మానాలకు యెటువంటి విలువ యీయిబడని నిదర్శనాలు మన యెదుట నున్నవి ఉదాహరణకు ఆఫ్రికాలోని రంగుజాతుల సమస్యను గూర్చి ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాలను దక్షిణాఫ్రికా ప్రభుత్వము బుట్టదాఖలు గావించినది మరికొన్ని సమస్యలలో ఆ సమస్యలయొక్క న్యాయాన్యాయములకన్న అగ్రరాజ్యాల పట్టుదలలు ప్రాధాన్యత వహించినవి ఈ పరిస్థితి సరియైనది కాదు ఇందులో మార్పు జరుగవలసిన అవశ్యకతకలదు

ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ తమ ప్రసంగములో ఇండో-చీనా సమస్యనుగూర్చి ప్రస్తావించియున్నారు ఇండో-చీనా [illegible] జరిగి సమితి వేదికమీద జరుగలేదు ఈ సమావేశము ఐక్యరాజ్యసమితి మొపలజరిగినది ఇందుకు కారణము చైనాకు ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వము లేకపోవుటయే ఇండో-చైనా వ్యవహారము ఐక్యరాజ్యసమితి మొపట పరిష్కారము అయినందువలన ఐక్యరాజ్యసమితి సమర్థతకు, ప్రతిష్ఠకు గౌరవము కలుగలేదు చైనాకు ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వము లేకపోవుటకు ఒకటి రెండు అగ్రరాజ్యాల పట్టుదలయే ముఖ్యకారణము భారత ప్రభుత్వము ఐక్యరాజ్యసమితిలో చైనాకు సభ్యత్వము కలిగించుటకు విశేషమైన కృషి గావించినది కాని ఆ కృషి విఫలమైనది తిరిగి యీ సారి యీ విషయమై ప్రయత్నించుటకు భారతప్రభుత్వము నోటీసు యిచ్చినది కాని దీనివలన సత్ఫలితము గలుగు అవకాశము లేదు

ఐక్యరాజ్యసమితి వేదికమీద యేదైన ఒక సమస్యను గూర్చి చర్చ జరిగినపుడు ఆ సమస్యయొక్క మంచి చెడ్డలు పరిశీలించి ఉచిత నిర్ణయాలు చేయుట ఉత్తమము తమ తమ దృక్పథాల కనుగుణముగా తమ స్వార్థ ప్రయోజనాలదృష్ట్యా గ్రూపు మనస్తత్వముతో పరిశీలన జరుగుచున్నదని ఉపరాష్ట్రపతి చెప్పియున్నారు ఇండోచైనా కొరియా, అల్జీరియా సిరియా మొదలైన సమస్యలు యిందుకు నిదర్శనాలుగా నున్నవి ఐక్యరాజ్యసమితి సమావేశాలలో అంశముల పరిశీలనను వాని ప్రాధాన్యతనుబట్టిగాక అగ్రరాజ్యాల ప్రయోజనాలనుబట్టి [illegible] మిక్కిలి శోచనీయము ఈ విధముగా ఐక్యరాజ్యసమితి బలహీనతకు సమితిని స్థాపించిన అగ్రరాజ్యాలు కారణభూత మగుచున్నవి

ఎన్ని బలహీనతలున్నప్పటికిని యీనాడు ప్రపంచ ప్రజలకు ఐక్యరాజ్యసమితి ఆశాజ్యోతిగా నున్నది గడచిన కొన్ని సంవత్సరాలలో ఐక్యరాజ్యసమితి సాధించిన విజయాలుకూడ కలవు ప్రపంచ కళ్యాణమునకు ఐక్యరాజ్యసమితివంటి సంస్థ సమర్థవంతముగా పనిచేయుట మిక్కిలి అవసరము ఇందుకొరకై ఐక్యరాజ్యసమితిలోనిబలహీనత తొలగించబడుట ముఖ్య కర్తవ్యమైయున్నది ప్రపంచములోని అన్నిరాజ్యాలకు ఎటువంటి విచక్షణలేక ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వము కల్పించబడుట అవసరము చైనా వంటి పెద్ద రాజ్యాలతోపాటు ఇండోచీనా వంటి చిన్నరాజ్యాలు కూడ ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వము పొంది సమితి నిర్ణయాలలో సమాన భాగస్వాములైనప్పుడు ఐక్యరాజ్యసమితి సమర్థవంతముగా రూపొందగలదు ఇది జరిగినప్పుడే ఐక్యరాజ్యసమితి ప్రపంచ శాంతికొరకు, అభ్యుదయముకొరకు చక్కగా పని చేయగల అవకాశము పొందగలదు ఇందుకొరకై కృషి గావించుటయే యీనాడు ప్రపంచరాజ్యాలయొక్క ముఖ్య కర్తవ్యమని ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ చేసిన ఉద్ఘాటన మిక్కిలి సమంజసమైనది ఐక్యరాజ్యసమితి ప్రస్తుత నియమావళి ప్రకారము యిందుకొరకు అగ్రరాజ్యాల సహకారము అత్యంత అవసరము

[illegible] గరాజ్యాలకు వివేకోదయము కలుగవలెనని ప్రపంచములోని శాంతిప్రియులందరియొక్క అభిలాష ఆ అభిలాషను డాక్టర్ రాధాకృష్ణన్ చక్కగా వివరించి యున్నారు

థాయిలాండ్‌లో అత్యవసర స్థితి

సుప్రీం కమాండర్‌గా మార్షల్ సరిత్ ధానరత్ నియామకం

బాంగ్‌కాక్ సెప్టెం 17

థాయిలాండ్ అంతటా నేడు అత్యవసరపరిస్థితి ఉన్నట్లు రాజుచే ప్రకటించబడింది మొత్తం థాయిలాండ్ సైన్యాలన్నిటికీ సుప్రీంకమాండర్‌గా మార్షల్ సరిత్ ధానరత్ నియమించబడినారు

థాయి రేడియో నేడొక బ్రాడ్‌కాస్టులో యిటీవల ప్రధాని ఎబుల్ సాంగ్రాంమంత్రివర్గంలో రక్షణమంత్రి పదవికి రాజీనామా యిచ్చిన మార్షల్ సుప్రీం కమాండర్‌గా నియమించబడడానికి కారణం ప్రధాని దేశాన్ని సక్రమంగా పరిపాలించక పోవడమని పేర్కొన్నది

పోలీసు జనరల్ పావో సియనోండును నావికాసరాధిపతి అడ్మిరల్ యుతాసత్ కోసల్‌ను వెంటనే పరిస్థితిని విపులపరచ వలసిందిగా రేడియో కోరింది రెండు గంటలలో వారు నివేదించారు

ఆతరువాత ఆర్మీహెడ్ క్వార్టర్సుకు నివేదించవలసిందిగా ప్రధాని కోరబడినాడు

గతరాత్రి బాంగ్‌కాక్‌లో అనేక చోట్ల టాంకులు తిరిగినవి చాలా ప్రాంతాలలో టెలిఫోన్ లైన్‌లు తెగిపోయినవి

మార్షల్ సరిత్ ఒక రేడియో బ్రాడ్‌కాస్టులో ప్రధాని ప్రస్తుత రాజకీయ పరిస్థితిలో ప్రశాంతతను నెలకొల్పలేక పోవడం వలన అతడు యింటర్ పదవిలోఉంటే పరిస్థితి మరీ విషమించగలదని భావించి రాజు తనను సుప్రీం కమాండర్‌గా నియమించాడనీ మూడు సైనిక దళాలతో తాను ప్రభుత్వాన్ని కూలద్రోయ గలిగాననీ అన్నారు

తనతో సహకరించి తమ తమ రాష్ట్రాలలో ఎన్ని ఆయుధాలుకలవో తనకు తెలుపాలని అన్ని రాష్ట్రాల గవర్నర్లను ఆయన కోరారు సహకరించకపోతే తగుచర్యల్ని గైకొనగలనని ఆయన ప్రకటించారు

కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్

28 న హైదరాబాద్‌కు రాక

హైదరాబాద్ సెప్టెం 17

దక్షిణ ప్రాంతీయమండలి సమావేశంలో పాల్గొనడానికి ఈ నెల 28 న కేరళ ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ హైదరాబాద్ నగరానికి వస్తున్నారు నగర కమ్యూనిస్టుపార్టీ తదితరసంస్థలు వీరికి ఘనమైన స్వాగతాన్నివ్వ గలవు హైదరాబాద్ ఎకిం ద్రాబాద్‌లందు రెండు బహిరంగసభలు కేరళ ముఖ్యమంత్రి ప్రసంగాలు జంటనగరాల ప్రజలు వినడానికై ఏర్పాటుచేయబడగలవు

నాటుసారా పట్టుబడి

చిలకలగూడా, బోదలబస్తీలందు

హైదరాబాద్ సెప్టెం 17

చిలకలగూడాలోని ఒక ఇంటిపై ఎక్సయిజు పోలీసులు దాడిచేసి ఒక గ్యాలన్ డొంగసారాను పట్టుకొన్నది ఇది మోటారుట్యూబులో దాచిఉంచబడెను బోదలబస్తీలో ఇంకొక ఇంట 18 డ్రామల నాటు సారా పట్టుబడినది ఈ సందర్భంలో ఇరువురు అరెస్టు చేయబడి తరువాత బెయిలుపై విడుదల చేయబడినారు

కడపవద్ద జరిగిన రైలు ప్రమాదం

బెంగ్లూరులోని రైల్వేల ఇనస్పెక్టర్ చె 18న విచారణ

కొత్తఢిల్లీ సెప్టెం 17

సి ఆర్ సూలా రైల్వేల ప్రభుత్వ ఇనస్పెక్టర్ బెంగ్లూర్ కడపస్టేషన్‌లో జరిగిన రైలు ప్రమాదాన్ని 18వ తేదీన విచారింపగలరు ఇక్కడ గూడ్సులండి ఇంజను మరియు ప్యాసెంజరు క్రైను డీకొనడంవల్ల 18వ తేదీన పలువురు గాయపడిన సంగతి పత్రికా పాఠకులు ఎరుగుదురు

ఎవరైనా 18వ తేదీన ఈ ప్రమాదాన్ని గూర్చి తమకు తెలిసిన వివరాల వారికి తెలుపవచ్చు లేక వ్రాత మూలకంగా తెలుపవచ్చును

హయిద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ మానవారీ సమావేశం సెప్టెంబరు 17వ తేదీసాయంత్రం 5 గంటలకు కార్పొరేషన్ హాలులో జరుగుతుంది

ఆహారోత్పత్తికి అన్నిటికంటె అధిక ప్రాధాన్యం

సమస్త సాధన సంపత్తిని ఆలక్ష్యానికై వినియోగించాలని శ్రీ వి బి రాజు

హైదరాబాద్ సెప్టెం 17

ప్లానింగు అభివృద్ధి శాఖామాత్యులు శ్రీ వి బి రాజు కార్మిక సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు శ్రీ డి సంజీవయ్యగార్లు కర్నూలు జిల్లాలోని జాతీయ విస్తరణ కేంద్రాలు కమ్యూనిటీ అభివృద్ధి బ్లాకులను సందర్శిస్తూ నాలుగు రోజులు ఎర్రటెంచారు జిల్లాలోగల మొత్తం 12 బ్లాకులకుగాను 8 బ్లాకులను వారు సందర్శించారు వెళ్ళిన ప్రతిచోట బ్లాకు అభివృద్ధి సంఘాల సమావేశాల్లో ప్రసంగించడమే కాకుండా ఆసంఘాలలోని అనధికార సభ్యులు కార్యక్రమాలను ఇతోధికంగా నిర్వహించుటకై చేసిన సూచనలను గురించిన చర్చల్లో మంత్రులు పాల్గొన్నారు ఈ చర్చల్లో పంచాయతీల అధ్యక్షులు సహకార సంఘాల అధ్యక్షులు కూడా పాల్గొన్నారు

పర్యటన చివరిరోజున మంత్రి వర్యులు జిల్లా ప్లానింగు అభివృద్ధి సంఘ సమావేశంలో ప్రసంగించారు యీ సంఘం జిల్లాలోని శాసన సభ్యులుకూడా సభ్యులు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక క్రిందగల కార్యక్రమాలు సమాజాభివృద్ధి పథకాలను గురించి సమగ్రంగా చర్చించబడింది

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ రాజుగారు దేశంలోగల ఆర్థిక పరిస్థితులను సమీక్షించి ప్రస్తుతం మనలను ఎదుర్కొంటున్న మూడు ముఖ్య సమస్యలను సభ్యుల దృష్టికి తెచ్చారు ప్రస్తుతం జాతీయ వత్తు ఆహారం ఆర్థికపరిస్థితి విదేశ మారకం ద్రవ్యం యీ మూడు విషయాలపై దృష్టి కేంద్రీకరించి పనిచేయవలసి వుంటుందని శ్రీ రాజుగారు హెచ్చరించారు అధికాహారోత్పత్తి అన్నింటికంటె అత్యంత ప్రాధాన్యము వహిస్తున్నందున మనకుగల సమస్త సాధన సంపత్తిని ఆలక్ష్యసాధకై వినియోగించాలని కూడా విజ్ఞప్తి చేశారు

సాగునీటి పారుదల అభివృద్ధి [illegible] భూమిలో [illegible] ప్రతి నీటిబిందువును [illegible] గం చేసుకోవాలి ఇందుకుగాను జిల్లాకు కార్యక్రమాల్లో చెరువుల మరమ్మత్తు సాగునీటి బావుల నిర్మాణం వాగులకు కట్టలువేయుట మొదలగు పనులకు అధిక ప్రాధాన్యము ఇవ్వవలసి వుంటుంది ఈవిధమయిన కార్యక్రమాలను అమలుపరచుటలో జిల్లాకుల బడ్జెట్ పథకాలను సవరించుకోవలసిన అవసరం ఎర్పడితే ఆ విషయం పరిశీలింప బడుతుందని మంత్రిగారు హామీ ఇచ్చారు అధికోత్పత్తి సాధనదృష్ట్యా సాంఘిక సౌకర్యాల కల్పన కార్యక్రమాలు కొంచెం ఆలస్యమైనా పరవాలేదని మంత్రిగారు సూచించారు మనకున్న కొద్ది అవకాశాలతో అన్ని ఒకేసారి మనం సాధించుకోలేమని కూడా వారు పేర్కొన్నారు

క్రొత్తపన్నులు — ప్రణాళికను నిర్వహించేటానికి గల రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను గురించి ప్రస్తావిస్తూ ప్రస్తుత పరిస్థితులను వివరించి డబ్బు కూడబెట్టుకునే విధానం విస్తృతంగా అనుసరింపబడని పక్షంలో ప్రతిష్టంభన నుండి బయటపడటం కష్టసాధ్యమవుతుందని ఆయన ప్రకటించారు రెవిన్యూ శాఖాలో ఆదాయ వ్యయాలకు మధ్యగల వ్యత్యాసాన్ని పూడ్చుకోటానికి క్రొత్తపన్నులు వేయటం తప్పనిసరి మనం ప్రణాళికకై పెట్టే పెట్టుబడి ఖర్చులు చాలావరకు కేంద్రప్రభుత్వం నుండి అప్పుగా లభించినా క్రొత్త పన్నులు వేయటం తప్పదన్నారు అందువల్ల రాష్ట్రప్రజలు ఎక్కువగా పొదుపుచేసుకొని ప్రణాళికకు సహాయం చేయడమే కాకుండా ఇంకా పన్నులు భరించటానికి కూడా సిద్ధంగా వుండాలని మంత్రిగారు హెచ్చరించారు రాష్ట్రానికి క్రొత్త పన్నులవల్ల ఆదాయం లేనిదే మన ప్రణాళిక కూడా లేనట్లే

విదేశ మారకం గురించి మాట్లాడుతూ విదేశ మారకం కొరతవల్ల మన రాష్ట్ర ప్రణాళిక [illegible] కార్యక్రమాలకు అంగీకారం [illegible] మన విధానములు [illegible] కృషి జరగాలనీ మన విదేశ మారకంతో సంబంధంగల వస్తువుల విషయాలలో పొదుపు కార్యక్రమాన్ని అమలుపరచటం అత్యవసరమనీ మంత్రిగారు సూచించారు

జిల్లాప్లానింగుసంఘసభ్యుల్లోకొందరు కూడా యీ చర్చల్లో పాల్గొన్నారు ఆధికాహారోత్పత్తి విషయంలో అందరూ ఎకగ్రీవమయిన అభిప్రాయాలు వెలిబుచ్చారు మైనర్ ఇరిగేషన్ వసతులను పెంపొందించు కొనుటకూ మొక్కల సంరక్షణ కార్యక్రమానికి ఎక్కువ మొత్తం కేటాయించాలనివారు అభిప్రాయం వెలిబుచ్చారు కలువలు చెరువులు లేని ప్రాంతాలలో లిఫ్ట్ ఇరిగేషన్ సౌకర్యాలపై విద్యుచ్ఛక్తి సప్లయి ఉదారంగా జరగాలని కూడా వారుకోరారు

కార్మిక శాఖా మాత్యులు చర్చకు సమాధానమిస్తూ ద్వితీయ ప్రణాళిక చివరకు మంచినీటిబావి సాగునీటి వసతులులేని గ్రామం ఏదీ ఉండకూడదని సెలవిచ్చారు ఆహారం నీటి విషయాలు సక్రమంగా సాధించ గలిగితే మిగిలిన విషయాలు సులభంగా పరిష్కరింప బడగలవని ఆశాభావం వెలిబుచ్చారు ఈ రెండూ అత్యంతప్రధాన విషయాలని మంత్రిగారు హెచ్చరించారు

యమునానది వరదలు

13 గ్రామాల ముంపు

న్యూఢిల్లీ సెప్టెం 17

యమునానదీ వరదలకు నేడు నదికి యిరువైపులా 7 000 ఎకరాల భూమి మునిగిపోయింది ఇరువైపులా 13 గ్రామాలు నీటమునిగినవి ప్రమాదాన్ని సూచించే గుర్తు 672 అడుగులకు 2 అంగుళాలు నీటిమట్టం పెరిగింది

స్థానిక రెవిన్యూ అధికారులు అన్ని విధాల జాగ్రత్త చర్యల్ని గైకొంటున్నారు గ్రామస్థుల్ని యిండ్లు కాళీ చేయించడానికి అనేక బోట్లు ఎదంగా ఉంచబడినవి

వార్ధా సేవాగ్రామంలో గాంధీ ఆశ్రమం

అక్టోబర్ 2న పునః ప్రారంభం

హైదరాబాద్ సెప్టెం 17

వార్ధాలోని సేవాగ్రామంలో అక్టోబర్ 2వ తేదీన గాంధీ ఆశ్రమం తిరిగి ప్రారంభించబడుతుంది ప్రముఖ భూదాన తదితర నిర్మాణ కార్యకర్తలు జాతీయ నాయకులు ప్రసంగిస్తారు 1956 ఫిబ్రవరి 2వ తేదీన కన్యాకుమారిలో ప్రారంభించిన యాత్రకు డా॥ సుశీలా నయ్యర్ అక్టోబర్ 2వ తేదీన వార్ధాలో ముగిస్తారు

ఆ ఆశ్రమంలో పాల్గొను హైదరాబాద్‌వారు రైల్వేప్రయాణ సౌకర్యానికై గాంధీభవనంలోని సర్వోదయ కార్యాలయ కార్యదర్శి శ్రీ సి వి చారిని కలుసుకోవాలి

అలెగ్జాండ్రియాలో అమెరికా విమానాలు

కైరో సెప్టెం 17

ఈజిప్టు పార్లమెంటు నిన్న అసాధారణ సమావేశాన్ని జరిపినట్లు కైరో రేడియో పేర్కొన్నది అయితే ఆ సమావేశానికి కారణాన్ని పేర్కొనలేదు

అమెరికా విమానాలు అలెగ్జాండ్రియా [illegible] వెళ్ళినట్లు ఈజిప్టు పత్రికలు పేర్కొన్నవి

'ఇండియాలో కన్యలకు పెండ్లికావడం కష్టం'

టిల్ బురీ (ఎసెక్స్) సెప్టెం 17

కలకత్తాకు చెందిన 59 ఎండ్ల ఆంగ్లో-ఇండియన్ హోరేస్ టోవీ తన భార్య ఆర్టుల ఆవివాహిత కుమార్తెలతో నిన్న యిక్కడికి వచ్చారు

12 మొదలు 23 సంవత్సరాల వరకూ వయస్సుగల తనకుమార్తెలకు భారత దేశంలో వివాహముకావడం దుస్సాధ్యంకావడముతో బ్రిటన్ రావలసివచ్చిందని హోరేస్ విలేఖరులకు చెప్పారు—

బ్రిటన్‌లో ఉంటున్న తనసోదరుడు సోదరి యిక్కడ బాలికల వివాహవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు వ్రాశారని ఆయన నన్నారు—

ఆయన భార్య సైబిల్ టోవీ (50) యిలా అంది బాలిక జీవితంలో వివాహం చాల ముఖ్యమైనది— భర్తను పొందే అవకాశాన్ని నా కుమార్తెలకు యివ్వడం న్యాయమని నేను భావించాను

ఆంధ్ర ప్రదేశ్ బాలల చతుర్థ మహాసభ

అక్టోబరు 5 6 తేదీలలో హైదరాబాదులో

హైదరాబాద్ సెప్టెం 17

ఆంధ్ర బాలానంద సంఘం కేంద్ర శాఖ యాజమాన్యంలో ఆంధ్రప్రదేశ్ బాలల పిల్లల మహాసభలు 1957 అక్టోబర్ 5 6 తేదీలలో హైదరాబాద్‌లో జరుగుతాయి ఈమహాసభలో పాల్గొనవలసిందిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ముఖ్యమంత్రి తదితర మంత్రులు ఆహ్వానించబడినారు బాలానంద సంఘ తొలిమహాసభ 1952లో మద్రాసులో జరిగింది ద్వితీయ మహాసభ 1954లో కర్నూలులోనూ తృతీయ మహాసభ 1956లో గుంటూరులోనూ జరిగింది వివిధ జిల్లాల ఎల్లలచే సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేయబడుతాయి ఒక ఆహ్వాన సంఘంకూడ ఏర్పడింది

శ్రీ అహ్మదుల్లా ఖాదరి

హైదరాబాద్ సెప్టెం 17

హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు ఒక స్థానిక దినపత్రికాసంపాదకుడగు అహ్మదుల్లా ఖాదరి ఎన్నిక సక్రమత్వాన్ని ప్రశ్నిస్తూ అతనిప్రత్యర్థి టంకార్ ప్రసాద్ పెట్టుకొన్న ఎలక్షన్‌ను ఎటిస్మాల్ కాజ్ కోర్టు చీఫ్ జడ్జి నాగేశ్వర్ శ్రీ ప్రసాద్‌తో ఏర్పరచబడిన ఎన్నికల ట్రిబ్యూనల్ విచారించి ఖాదరి ఎన్నిక సక్రమమైనదేనని తీర్పు ఇచ్చినది

హోసూరు, వేపనపల్లిపై ఆంధ్రుల న్యాయమైనహక్కు

అవి ఆంధ్ర ప్రదేశ్‌లో చేర్చనిదే సరిహద్దు వివాదం పరిష్కారం కాదని వివరణ

హైదరాబాద్ సెప్టెం 17

పటాన్చెరు నివేదికపై చర్చ జరపడానికి సమావేశమైనఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గ సభ్యులకు సేలం జిల్లా ఆంధ్ర సరిహద్దు సంఘం కార్యదర్శి శ్రీ కె ఎస్ కోదండ రామయ్య(హోసూరు) సేలం తెలుగు జోనల్ కమిటీ కార్యదర్శి శ్రీ ఎ సారథి(హైదరాబాద్) ఆంధ్రరాష్ట్ర దక్షిణ సరిహద్దు సంఘ కార్యదర్శి శ్రీ జి రామప్ప (కుప్పం) ఒక వినతిపత్రాన్ని అందజేస్తూ హోసూరు వేపనపల్లి ప్రాంతాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లో విలీనం చేయడం అత్యవసరమని పేర్కొన్నారు

వారి విజ్ఞప్తిలో ఈ క్రింది అంశాలు కూడ ఉన్నవి ఆంధ్ర - మద్రాసు సరిహద్దు వివాదాన్ని సాయైనతీరులో పరిష్కరించడానికి తగు మార్గాల్ని సూచించడంలో పటాన్చెరు పూర్తిగా విఫలులైనారు హోం మంత్రి 11—8—1957 తేదీన పార్లమెంటులో ప్రసంగిస్తూ సరిహద్దు వివాదాల పరిష్కారానికి నిర్దిష్టమైన సూత్రాలుండాలన్నారు ఆంధ్ర ప్రభుత్వం కూడ శాసనసభల స్వల్ప మెజారిటీ గ్రామాల పొందిక ప్రాతిపదికపై సరిహద్దు సమస్య పరిష్కారం కావాలని సూచించింది కాని ఆయన మద్రాసు ప్రభుత్వం సూచించిన 50 శాతి మెజారిటీ అనే సూత్రాన్ని అనుసరించారు ఇతర అంశాల్ని పరిశీలించకుండా కేవలం మెజారిటీని పరిగణను తీసుకోవడం వలననే యింతగందరగోళం ఎర్పడింది ఆయన నిఘాస్థుల్ని పాటించడం వలన సరిహద్దు సమస్య సక్రమంగా శాశ్వతంగా పరిష్కారం కాదు ఇది ఆయా ప్రభుత్వాల్ని గాని ఆప్రాంతాలప్రజల్ని గాని సంతృప్తి పరచ లేదు

1921 వరకూ వేపనపల్లి ఖర్కా హోసూరు తాలూకాలో భాగంగా ఉండేది ఆ సంవత్సరం అది కృష్ణగిరి తాలూకాకు బదిలీఅయింది హోసూరు తాలూకా ప్రతివిషయంలోనూ తెలుగు ప్రాంతమేనని అందరికీ తెలుసు అక్కడి ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లోచేరాలనే వాంఛను వ్యక్తం చేశారు

1921 లో కృష్ణగిరి తాలూకాలోని తమిళ మెజారిటీ గల రాయకొట్టా మిట్టా ప్రాంతం హోసూరుకు కలపబడింది దీని నిని మినహాయించి హోసూరు తాలూకా వేపనపల్లి ఖర్కాను ఆంధ్ర ప్రదేశ్‌కు చేర్చడమే ఈ సరిహద్దువివాదానికి చక్కని పరిష్కారం

అందువలన హోసూరు వేపనపల్లిలపై ఆంధ్రులకు గల న్యాయమైన హక్కులకొరకై కార్యవర్గం పోరాడాలని వారు విజ్ఞప్తిచేశారు

గుంతకల్లులోని సహకార నూలుమిల్లు

అదనంగా 5 వేల మరకదుళ్ల ఏర్పాటు

అనంతపురం సెప్టెం 17

సహకార ప్రాతిపదికపై ఈ రాష్ట్రములో స్థాపించబడిన గుంతకల్లునూలు మిల్లులో 5 వేల మరకదుళ్ళ అమర్చడం పూర్తి కావస్తున్నది ఈ మరకదుళ్ళకై రు 14 లక్షలు అవుతున్నాయి వచ్చే నెలనుండి నూలు ఉత్పత్తి ప్రారంభం కాగలదు రెండవ ప్రణాళిక కాలంలోగా ఈ మిల్లులో ఇంకొక 6 వేల మరకదుళ్ళ అమర్చేప్రతిపాదన కలదు

ఈ సహకార మిల్లులో పనిచేసే కార్మికులకై క్వార్టర్ల నిర్మాణానికి గూడా ఉద్దేశింపబడినది పారిశ్రామిక గృహవసతి స్కీముక్రింద ఏటా వంద ఇండ్లు కట్టబడుతవి ఈ మిల్లు మేనేజిమెంటువారు ప్రస్తుతం మార్కెటులో గిరాకిగల 20 నెంబరు నూలునే ఉత్పత్తి చేయాలా లేక 26 40 నెంబర్ల నూలుకుగూడా ఉత్పత్తిచేయాలా అని ఆలోచిస్తున్నారు ఈ మిల్లులో రోజుకు 20 బేళ్ళ నూలును ఉత్పత్తి చేయగల 11 వేల మరకదుళ్ళు కలవు

పంజాబ్‌లో భాషా వివాదం ప్రమాదకరం

అన్నిపార్టీల సమావేశం జరిపించాలని అజయఘోష్

రోహట్, సెప్టెం 17

భాషా వివాదాన్ని పరిష్కరించడానికి పంజాబ్‌లోని అన్ని పార్టీల రౌండ్ టేబిల్ సమావేశాన్ని సత్వరం ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయకుమార్ ఘోష్ నేడిక్కడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు

ఈ సరిహద్దు రాష్ట్రంలో ప్రజలు యిట్టి వివాదాలలోపడి ఐక్యతను విస్మరించడంవలన చాల దుష్ఫలితాలు కలుగుతాయని శ్రీ అజయఘోష్ హెచ్చరించారు

న్యూయార్కుకు మీనన్ ప్రయాణం

లండన్‌లో బ్రిటిష్ ప్రధానితో చర్చలు

లండన్ సెప్టెం 17

భారత రక్షణమంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భారతదేశ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించే నిమిత్తం గతరాత్రి విమానంలో న్యూయార్కుకు బయలుదేరి వెళ్ళారు లండనుకు వచ్చిన తరువాత ఆయన బ్రిటిష్ ప్రధాని మ్యాక్మిలన్‌తో చర్చలు జరిపారు

లండన్‌కు వెడుతూ ఆయన కైరోలో ఆగి కర్నల్ నాసర్‌తో చర్చలు జరిపారు

ఈజిప్టులోని పరిస్థితులు చాల నిశ్చలంగా ఉన్నవనీ కాలంగడిచే కొలదీ బ్రిటన్ ఈజిప్టుమధ్య సంబంధాలు బాగుపడగలవనీ ఆయన ఆశాభావం వెలిబుచ్చారు ఇంకా పరిష్కరించవలసిన సమస్యలేన్నో వున్నవి వాటిని ఎంతతొందరగా పరిష్కరిస్తే అంత మంచిది

మహాభారత ఉపన్యాసములు

హైద్రాబాద్ సెప్టెం 17

ఆర్షవిద్యా పరిషత్పక్షమున స్థానిక ఆంధ్రీయువతీ మండలి హాలులో యీ నెల 1వ తేదీ మొదలు 9 వరకు తొమ్మిదిరోజులు ఎరాపురం వాస్తవ్యులు శ్రీ బలవ్యాస వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి మహాభారతము నందలి అనేక విషయములను గురించి ఉపన్యసించిరి

శ్రీ శాస్త్రిగారు మహాభారతము యొక్క ప్రాశస్త్యమును అందుగల రాజ్యాధికారులు కుమారాస్త్రవిద్యా పదర్శనలు లాక్షా గృహదహనము హిడింబాసురునివధ ద్రౌపదీస్వయంవరము ద్యూతము శ్రీకృష్ణరాయబారము మున్నగు ఘట్టములందు చేయబడు చుండిన విమర్శనలను సహేతుకమైన ప్రత్యుత్తరములను ప్రసన్నముగను సరసముగాను సులభశైలిని వివరించినారు

పప్పు సోమసుందరం దువ్వూరి నరసరాజు చదిశేళ్ల విశ్వభద్రుడు భూర్గుల మల్లికేశ్వరరావు వల్లూరు వేంకటేశ్వర్లు వేదాల తిరుమల వేంకటరామానుజస్వామి పి రామచంద్రారెడ్డి జె లక్ష్మారెడ్డి భాగవతుల లక్ష్మీనారాయణశాస్త్రులు మొదలైన ప్రముఖులును యింకా స్త్రీ పురుషులు అనేకులు సభలకు దయచేసిరి

సమాప్తమగు రోజున శ్రీ పప్పు సోమసుందరం గారు శ్రీ శాస్త్రిగారి యొక్క పాండిత్యము ప్రతిభ శీలము మొదలైనవి అసమానములనుచు ప్రశంసించిరి ఇంజనీరు శ్రీ ఎ రామచంద్రారెడ్డిగారును శ్రీ మాన్ వేదాల తిరుమల వేంకట రామానుజస్వామిగారును శ్రీ శాస్త్రిగారిని గ్రంథించిరి

సభవారు శ్రీ శాస్త్రిగారిని ఉచిత రీతిని సన్మానించిరి శ్రీ పప్పు సోమసుందరంగారు నూతన వస్త్రములను సమర్పించిరి కృతజ్ఞతలతో మంగళాంతముగ ఉపన్యాస సభలు ముగిసినవి (ఒ—వి)

ఫీజీ దీవుల్లో భారత కమిషనర్

న్యూఢిల్లీ సెప్టెం 17

ప్రస్తుతం కేంద్ర విదేశాంగ వ్యవహారాల శాఖ డిప్యూటీ కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ కేశవచంద్ ఖాన్ ఫీజీ దీవుల్లో భారతకమిషనర్‌గానియమింపబడ్డారు అయన నవంబరులో యీకొత్త పదవి స్వీకరిస్తారు



ఉదక మండలం (మద్రాసు) ఉదకమండలం గ్రామానికి సమీపంలో యీర్పాటు చేసిన దక్షిణ భారతంలోని విశ్రాంతి కేంద్రాలలో కెల్లా యిది ముఖ్యమైనది నీలగిరి పర్వతాల మధ్య భాగంలో సముద్ర మట్టానికి 7 520 అడుగుల ఎత్తున ఈ కేంద్రం వున్నది నీలగిరి పర్వతాలలో సంవత్సరం పొడుగునా అడవి పూలు లభిస్తాయి ఇక్కడి శీతోష్ణస్థితి పాశ్చాత్య దేశాలలో వేసవి మాదిరిగా వుంటుంది ఇక్కడ పడవల షికారు వినోదంకోసం చేపలను పట్టుకోడం వేటకు సౌకర్యాలున్నాయి

పారిశ్రామిక శాంతి ఒప్పందం

బోధన్ చక్కెర ఫ్యాక్టరీ కార్మికులు మరియు మేనేజిమెంట్ మధ్య

హైద్రాబాద్ సెప్టెంబర్ 17

బోధన్ సుగర్ ఫ్యాక్టరీ మజ్దూర్ సభ అధ్యక్షులు ఎస్ బి గిరి చక్కెర ఫ్యాక్టరీ మేనేజిమెంట్ మరియు మజ్దూర్ సభ మధ్య 1960 వరకుపారిశ్రామిక శాంతికై ఒక ఒప్పందం కుదిరినదని తెలుపుచున్నారు

ఈ పారిశ్రామిక శాంతిఒప్పందాన్ని అనుసరించి వేతనముకరువుభత్యమును 16 2/3 శాతము హెచ్చించాలి ఒక స్పెషల్ ఇంక్రిమెంటును కార్మికులకు ఇవ్వాలి పీస్‌రేట్ వర్కర్లకు 8 1/3 శాతము కూలీని హెచ్చించాలి 1956 ఆగస్టు 9 నుండి ఈ ఒప్పందం అమలులోనికి తేబడగలదు 1955—56 కైబోనస 4 1/2 నెలల ప్రాతిపదిక వేతనము చొప్పునను ఈఒప్పందపుకాలము వరకు 3 1/2 నెలల ప్రాతిపదిక వేతనము చొప్పునను ఇవ్వబడగల్గును

కుటుంబ నియంత్రణ కార్యక్రమాల పురోగమనం

చికిత్సాశాలలకు పరిశోధన శిక్షణలకూ ఆర్థిక సహాయం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 17

అస్సాం బీహారు మద్రాసు మైసూరు ప్రభుత్వాలు కుటుంబనియంత్రణసంఘాలను నెలకొల్పుకున్నాయి మద్రాసు రాజస్థాన్‌వారు పూర్తి కాలపు కుటుంబ నియంత్రణ ఉద్యోగులను నియమించారు— ఎంజిఎస్ ఢిల్లీ ప్రభుత్వాలు పాక్షికంగా పనిచేసే ఉద్యోగులనునియమించాయి-బీహార్ కేరళ మైసూరు ఒరిస్సా పశ్చిమ బెంగాలు ప్రభుత్వాలుఈఉద్యోగుల నియామకాలను మంజూరు చేశాయి- 1957 ఆగస్టుదాకా కుటుంబ నియంత్రణ కార్యక్రమాల పురోగమనం గురించి తయారుచేసిన నివేదికలో పై విషయాలు పేర్కొన్నారు—

చికిత్సా శాలలకు గ్రాంట్లు

1957 జూన్ 4న జరిగిన జాతీయాభివృద్ధి మండలి సమావేశంలోనూ 1957 జూన్ నెలాఖరునజరిగిన ఆరోగ్య మంత్రుల సమావేశంలోనూ కుటుంబ నియంత్రణ కార్యక్రమం గురించి చర్చలు జరిపారు- సమావేశంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు త్వరగా అమలు జరపవలసిందని కోరారు

1956 57 కాలంలోనూ 1957 ఆగస్టు నెలాఖరిదాకానూ 186 గ్రామీణ చికిత్సాశాలలు 112 పట్టణ చికిత్సాశాలలు ప్రారంభించడానికి కుటుంబ నియంత్రణ సంఘం అమోదం తెలిపింది— ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలలో 160 పట్టణాలలో 43 చికిత్సాశాలలనూ స్థానిక సంఘాలు 20 పట్టణ చికిత్సశాలలనూ స్వచ్ఛంద సంఘాలు గ్రామాలలో 26 పట్టణాలలో 49 చికిత్సాశాలలనూ ప్రారంభించడానికి ఎర్పాట్లు చేశారు—

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలకని 1956 57 లో కేటాయించినరు-30 లక్షల మొత్తంలోరు- 9లక్షల 12 వేలు ఖర్చు చేశారు— 1957- 58 కాలంలోనూ 1957 ఆగస్టు మాసాంతంవరకూ మొత్తం రు 9 లక్షల 17 వేల గ్రాంట్లను మంజూరు చేశారు— ఇందులో గ్రామీణ చికిత్సాశాలలకనిరు—83 230 పట్టణ కిత్సాశాలలకు రు—3 66 677 కేటాయించారు—ప్రథమ ప్రాణాళికక్రింద నెలకొల్పిన చికిత్సాశాలలకు రు—1 63 634 ఎ—హెచ్—ఎ డిస్పెన్సరీలకు అనుబంధంగా ఉన్నవాటికి రు-98 989 శిక్షణ కార్యక్రమాలకు రు— 29 104 విద్యకు రు—15 190 పరిశోధనకు రు—1 82 298 కేంద్ర సంఘపు ఖర్చుకి రు 93 877 కేటాయించారు-

శిక్షణ—పరిశోధన

కుటుంబనియంత్రణ చికిత్సాశాలల నిర్వాహకులబ్బందికి తరిఫీదు ఇవ్వడానికి ప్రథమంగా రామనగరంలో 1957 ఆగస్టు 12 న నాలుగు వారాల పాటుండే శిక్షణా తరగతిని ప్రారంభించారు బొంబాయిలో సెప్టెంబరు 2 న ప్రారంభించారు ఒక సంచార శిక్షణా దళానికి కూడా గ్రాంటు మంజూరు చేశారు

రెండు ప్రజావర్ధన శాస్త్ర కేంద్రాలను మంజూరు చేశారు ఢిల్లీ ఆర్థిక శాస్త్ర పాఠశాలలోనెలకొల్పిన కేంద్రములో చాలామట్టుకు అబ్బందిని రమకూర్చుకుని అప్పుడే పని ప్రారంభించారు భారతీయ గణాంక శాస్త్ర సంస్థలో మరొకకేంద్రం స్థాపించే విషయము ఇంకాఆలోచిస్తున్నారు రాంచీగ్రామంలో నురుగు మాత్రల (సోంటాక్లైట్) గురించి ప్రత్యక్ష పరిశోధనలు ప్రారంభించారు బొంబాయిలోని సంతాన నిరోధక పరిశోధనా కేంద్రం వారు పరిశోధనను తయారు చేశారు (మద్రాసు మెడికల్ స్టోరు డిపోవారు) తయారు చేసిన మాత్రలను కూడా ఈ కేంద్రంలో పరీక్షిస్తున్నారు

స్థాయీసంఘపు సిఫార్సులు

ఒక గ్రాంటు తరువాత అదేసంస్థకు మరోగ్రాంటు ఇచ్చే సందర్భంలో ఆడిటర్ యొక్క లెక్కలనివేదికనుతప్పని సరిగా అడగకుండానే ఖర్చులో సగభాగం ఇవ్వవచ్చునని ఇలాటిసందర్భాల లోనే స్వచ్ఛంద సంస్థలకు వారి ఖర్చులో 80 శాతం గ్రాంట్లు యివ్వవచ్చునని కుటుంబనియంత్రణ సంఘపు స్థాయీసంఘం సిఫార్సుచేసింది

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అనుభవశాలురు అర్హతగలవారు అయిన నిబ్బంది దొరకక్కపోవడంవల్ల ఆ చికిత్సాశాలలలో ఎనిమిదవ తరగతి వరకూ చదువుకున్న నర్సులనూ మంత్రసానులనూ నియమించుకోవచ్చని సంఘం సిఫార్సు చేసింది మరగమాత్రలు కొనడానికి చికిత్సాశాలలకు ఇచ్చేగ్రాంట్లుచాలని పక్షంలో గ్రాంట్లు ఎక్కువచేయాలనీ శిక్షణా కేంద్రాల్లో సంతాన నిరోధక పరికరాలను ఉచితముగా ఇవ్వాలనీ సంఘం సూచించింది రాష్ట్ర ప్రభుత్వాలు నడిపేవైనా సరే స్థానికసంఘాలు స్వచ్ఛందసంస్థలవారైనా సరే వైద్యశోధనా సంస్థలకు ఖర్చుకుగానూ పూర్తిగా గ్రాంట్లివ్వాలని సంఘం సిఫార్సు చేసింది కుటుంబ నియంత్రణం గురించి ప్రజలకు వివరించడానికి ఒకపత్రిక ప్రచురణ ప్రారంభిస్తారు దీనికి 1957—58 కాలములో రు 80 వేలు మంజూరు చేశారు సంచార శిక్షణాదళం నిర్వహించడానికి భారతీయ కుటుంబ నియంత్రణ సంస్థకు రు 18 వేలు మంజూరుచేశారు

ఈ కాలంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమాల విషయంలో పత్రికలు అందిచ్చిన సహకారం ప్రశంసనీయంగా ఉందని నివేదికలో పేర్కొన్నారు —

గుబ్బా బుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంటు
టెలిఫోన్ నెం 4941
(కల్దారు రేట్లు)

హైద్రాబాదు సెప్టెంబరు 17

120 శేర్ల పల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	52-8-0 54-8 0
యెర్రగొట్టబియ్యం	42-8 0 44 0-0
నెంబర్లు కొ॥	55-0-0 57-8 0
సాంబర్లు కొ॥	63-8-0 67-8-0
నూకలు	34-0-0 42-0-0
వరంగల్ సాం॥కొ॥	67-8-0 70-0 0
కందులు పెద్దవి	44-10-0
కందులు చిన్నవి	40-8-0
మినుములు	50-0-0
సెనగలు	41-8-0 42 0-0
పెసర్లుకొత్తవి	39 4 0
శెల్లం	36 0-0 49-0 0
తెల్లజొన్నలు	33-0-0 48-0 0
మిరపకాయలు	100-0-0 146-0-0
పసుపు -	25-0 0 48-0-0
వుల్లిగడ్డ కొ॥	25-0-0 28-0 0
వుల్లిగడ్డ పా॥	35-0-0 36-0-0
చింతపండు కొ॥	26-0-0 37-0-0
తెల్లనువ్వులు	82-0-0
బోధన్ శక్కర (సం॥18)	107-12 0
పెద్దకందిపప్పు	61-0-0 62-0-0
చిన్నకందిపప్పు	58-0-0 60-0-0
సెనగపప్పు	45-0-0 50-0-0
పెసరపప్పు	55-0-0 58-0 0
మినుపపప్పు	70-0-0 74-0-0
లంకఎండి	50-0-0 52-0-0
అరాములు	

12 శేర్ల మణుగు

అల్లం	2 0-0 3 0-0
యెల్లిగడ్డ	6-0-0 7 8-0
పల్కునూనె	15-7 0
ఆలుగడ్డ	3 4-0

40 శేర్ల మణుగు

నెయ్యి	120-0 0 145-0-0

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపగలను తెప్పించుకోవచ్చును వు

అవార్డు అమలుపై ఒప్పందం

ఎంగ్లేరేడి కాలరీస్ బొగ్గుగనుల యజమానులు వర్కర్సు యూనియన్ మధ్య

కొత్తగూడెం సెప్టెం 17

అప్పీలు ట్రిబ్యునల్ అవార్డును అమలు జరిపే విషయంలో తలెత్తిన సమస్యపై ఎంగ్లేరేడి కాలరీస్ కంపెనీ మరియు వర్కర్సు యూనియన్ మధ్య నెలకుపైగా చర్చలు జరిగి చివరి పర్యవసానంగా 12—9—1957 న కంపెనీ యజమానులకు కార్మిక యూనియన్‌కు మధ్య ఒప్పందం కుదిరింది

కంపెనీ తరపున జనరల్ మేనేజరు శ్రీ యస్ కె నర్గుండ్కర్‌గారు యూనియన్ తరపున ఉపాధ్యక్షులు శ్రీ గాదం ఈ బయ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పల్సా సత్యనారాయణ ఒప్పందంపై సంతకాలు చేశారు

మజదూర్ ట్రిబ్యునల్ అవార్డు యిచ్చిన బేసిక్ జీతంమీద 150 శాతి డి ఎ లాడీసు పనివారికి యిచ్చేటట్లు 13 8—1956 న కంపెనీకి కార్మిక సంఘానికి ఒప్పందం కుదిరింది ప్రస్తుతం అప్పలేటు ట్రిబ్యునల్ తీర్పును అమలు జరిపే సందర్భంలో లోగడ చేసుకున్న ఎగ్రిమెంటును రద్దుచేయవలెనని మేనేజిమెంటు కోరింది అప్పలేటు ట్రిబ్యునల్ ఇచ్చిన బేసిక్ జీతం మీద 150శాతి డి ఎ యివ్వాలనియూనియన్ కోరింది యిందుకు కంపెనీ అంగీకరించలేదు దీర్ఘచర్చల అనంతరం యీ సమస్య ఎలాగూ కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ వారిచే నియమించబడిన యింప్లిమెంటేషన్ కమిటీ ముందరకు తీసుకపోబడిందనీ మొత్తంబొగ్గు పరిశ్రమకు యివబడే తీర్పును యీ కాలరీలలో అమలు జరుపటానికి యీఎగ్రిమెంటు ఆటంకం కాకూడదని యూనియన్ చెప్పింది ఈఅభిప్రాయంతో కంపెనీ వారు అంగీకరించి యింప్లిమెంటేషన్ కమిటీయిచ్చే నిర్ణయాన్ని యీకంపెనీ యొక్క అన్ని కాలరీలలోను అమలు జరుపుతామని అందువలన అప్పలేటు ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం లాడీసు పనివారికి 5 వ క్యాటగిరి పనివారి జీతాలు చెల్లిస్తామని కంపెనీ అన్నది

పుషింగ్ అలవెన్సు — బొగ్గుటబ్బులను నెట్టుటకుగాను యివ్వబడే అలవెన్సు విషయంలో నూరు అడుగులకు పైన ప్రతి వంద అడుగులకు లేదా భాగానికి టబ్బుకు 0-1-0 చొప్పున అలవెన్సు యివ్వబడుతుందని అవార్డులో యివ్వబడినదనీ అలాగే మొదటి 100 అడుగులకు అలవెన్సు వుండదు

ఈ ఎగ్రిమెంటు ప్రకారం వంద అడుగులలోపుగా కూడ ఎంత దూరం నెట్టినప్పటికీ టబ్బుకు అణా అలవెన్సు యివ్వబడుతుంది

కమాను పనివారు — కమాను పనివారికి అప్పలేట్ అవార్డు 1—6 0 బేసిక్ 1—11-8డి ఎ 0—2 9 అండర్ గ్రౌండ్ అలవెన్సు నిర్ణయించబడింది యీకాలాటగిరీకి తగినంత పెరుగుదల జరుగలేదని కనీసం డి ఎ ను 150 0/0 చొప్పున యివ్వాలని యూనియన్ కోరింది

కాని మేనేజిమెంటువారు బేసిక్ జీతంలో 0 2—0లు మాత్రం పెంచడానికి అంగీకరించారు ఆ విధంగా రు 1 8 0 బేసిక్ 1—11—8 డి ఎ 0—8—0 అండర్ గ్రౌండ్ అలవెన్సు కలుపుకొని మొత్తం 3—6—8 రోజుకు దొరకుతుంది అవార్డుకు మించిన యీ పెరుగుదల 1-9-1957 నుండి అమలులో వుంటుంది

ట్రామింగ్ మొకద్దంలు — వీరికి కూడ పైన తెలిపిన విధంగానే జీతాలలో పెరుగుదల జరిగింది బేసిక్‌లో 0-2-0 పెంచటం మూలంగా రోజుకు రు 3—6—8 లు దొరుకుతుంది యీ పెరిగిన జీతం 1-9-57 నుండి అమలులో వుంటుంది

ఈ ఎగ్రిమెంటులో జరిగిన ముఖ్యాంశమేమిటంటే లాడీసు పనివారికి 150శాతి డి ఎ ఇచ్చేవిషయంలో ఇంప్లిమెంటేషన్ కమిటీ నిర్ణయాన్ని యిక్కడకూడ పాటించటంతోపాటు బొగ్గుపరిశ్రమకు సంబంధించిన జనరల్ సమస్యలపై ఇంప్లిమెంటేషన్ కమిటీ చేసే మెరుగులు ఎంగ్లేరేడి కాలరీస్ పనివారికి అన్వయింపచేసే విషయములో స్థానిక పరిస్థితులను దృష్టిలో వుంచుకొని కంపెనీవారు యూనియన్ కలసి చర్చించుకుంటారు

ఒకే రకమైన పోలికలుగల విషయాలపైన ఇంప్లిమెంటేషను కమిటీ చేసే మెరుగులు యీ కంపెనీలో కూడా అమలు చేయబడుతవి

పైనుదాహరించిన విషయాలపైన సంతృప్తికరమైన ఒప్పందం కుదిరినందుకు యిరువర్గాలు సంతోషం తెలిపాయి రెండవ పంచవర్ష ప్రణాళిక నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు గట్టి కృషి చేయజాలుతామని సత్సంబంధాలను కొనసాగించుటకు కృషి జరుగుతుందని యూనియన్ మేనేజిమెంటు ఆశాభావం తెలిబుచ్చాయి

అచ్చంగా ఇవే షరతులపైన ఎంగ్లేరేడి కాలరీస్ కంపెనీ తరపున శ్రీ యస్ కె నర్గుండ్కర్ (జనరల్ మేనేజరు) కాండూరు కాలరీ వర్కర్సు యూనియన్ తరపున శ్రీయుతులు కె రాజమల్లు కె రాజలింగు (కార్యదర్శులు) ఒప్పందంపై సంతకాలుచేశారు ఒప్పందం కుదరటానికి మూడురోజులు ముందుగా కాండూరుకాలరీవర్కర్సు యూనియన్ ప్రతినిధులు యిక్కడకు వచ్చి ఎంగ్లేరేడి కాలరీస్ వర్కర్సు యూనియన్ ప్రతినిధులతో చర్చించి జాయింటుగా కంపెనీతో చర్చల్లో పాల్గొనడం జరిగింది—

రెండు కార్మిక సంఘాలు వేరు వేరు కేంద్ర సంఘాలకు అనుబంధించి యున్నప్పటికీ ఉమ్మడి సమస్యలపైన పరస్పర సహకార భావంతోను పరస్పర సహకారభావంతోను పని చేయటంవల్ల ఎగ్రిమెంటు సంతృప్తికరంగా కావటానికి ఎంతో తోడ్పడింది—

గత నెలరోజులుగా కంపెనీ తరపున శ్రీ కె-ఎల్— కరవాండే (డిప్యూటీ జనరల్ మేనేజరు జూనియర్) శ్రీ యన్— భాస్కరాచారి (పర్సనల్ మేనేజరు) యూనియన్ తరపున ఉపాధ్యక్ష కార్యదర్శులతో పాటు సహాయ కార్యదర్శి శ్రీయం—కొమరయ్యగారు సంప్రతింపుల్లో పాల్గొన్నారు—

నగరాభివృద్ధి పనులు

మున్సిపాలిటీచే వివిధ మొత్తాల మంజూరు

హైద్రాబాద్ సెప్టెంబర్ 17

ఎర్రం సత్యనారాయణ అధ్యక్షతన ఈ నెల 10 వ తేదీన జరిగిన మున్సిపల్ వర్క్స్ కమిటి సమావేశంలో ఈదిగువ స్థలాలలో రోడ్ల నిర్మాణము మరియు మరమ్మత్తుకై రు 72849 మంజూరు చేయబడినవి —

దారుస్సఫా కట్టెలమండి ఆజంపూరా ఇసామియా బజారు ఉమ్మా బజారు ఆగాపూరా అఫ్జల్‌గంజ్ జుమ్మేరాత్ బజారు మంగల్‌హాట దర్గాయూసుఫ్ నాంపల్లి

దారుస్సఫా అమీర్ పేట ఈద్ బజారు జంగంమెట్ బాలాగంజ్ కట్టెలమండి, ఆజంపూరా ఆగాపూరా జూబ్లీహాల్స్‌లలో మురుగు కాల్వల మరమ్మతుకై ఈ కమిటి రు 60448 మంజూరు చేసినది ఇంకా అమీర్‌పేట బాలాగంజ్ జంగంమెట్ పత్తర్ ఘట్టి దర్గాయు సుఖలందు పాయఖానాల నిర్మించుటకు రు 16650 మంజూరు చేయబడినది

ఇంకా రు 10200 అమీర్‌పేట బాలాగంజ్ ఈద్‌బజారు దర్గాయూసుఫ్ జుమ్మేరాత్ బజార్‌లలో వీధి లైటు స్థంభాల వేయుటకు రు 38 వందలు హుసేనిఆలం ఆగాపూరాలలో ఆటస్థలాల నిర్మాణానికి మంజూరు చేయబడినవి

బీహార్ కాంగ్రెసు వాదుల సస్పెన్షన్

పాట్నా సెప్టెం 17

గత జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు వ్యతిరేకంగా పని చేసినందుకు సర్దుండి సస్పెండ్ చేయబడిన సుమారు 1900 మంది కాంగ్రెసు వాదులపై సస్పెన్షన్ గడువు మరో మూడు మాసాలపాటు పొడిగించినట్లు తెలుస్తున్నది

వీరిపై శాశ్వత ప్రాతిపదికపై ఎదో చర్యను గైకొనడానికి గాను సత్వరం దర్యాప్తు జరిపించడానికి తగుచర్యల్ని గైకొంటున్నామని బిహార్ అధ్యక్షుడు శ్రీ సంజీవ్ కుమార్ సింగ్ అన్నారు

ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ మహాసభ

గుడివాడ సెప్టెంబర్ 17

ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ మహాసభ నిర్మాణావశ్యకతను గూర్చి వివిధ ప్రాంతముల యందలి పాంచాల ప్రముఖుల అభిప్రాయములను సలహాలను సేకరించుటకు సంచారము చేయుచున్న ఆచార్యవేన్నాభక్తులధర్మలింగాచార్యులు బి కాం (ఆనర్సు) గారు గుడివాడ విచ్చేసిన సందర్భమున 14—9 1957 సాయంకాలము వారి గౌరవార్థము శ్రీయుత యరోజు మాధవాచార్యులుగారు ఉపాహారవిందు చేసిరి విందులనంతరము జరిగిన సభకు శ్రీ రాచకుళ్లపాంబయ్య గారు అధ్యక్షత వహించిరి శ్రీ యుతులు వానపాముల రత్తయ్య గుంటముక్కల వెంకటరమణారావు మోపర్రిదాసు యరోజు మాధవాచార్యులు గార్లు సంఘాభ్యుదయము గురించి ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణమహాసభ నిర్మాణావశ్యకతను గూర్చి ఉపన్యసించి ఇందుకొరకు శ్రీ ధర్మలింగాచార్యులు గారు చేయుచున్న కృషిని గూర్చి ప్రశంసించిరి శ్రీ ధర్మలింగాచార్యులు గారు ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సంఘనిర్మాణ వివరములు వివరించిరి అధ్యక్షుని ఆమోదవచనములతో మహాసభ నిర్మాణ సమర్థన తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను

సోషలిస్టుపార్టీ విశాఖపట్నం లో నడపదలచిన నేషనల్ క్యాంపు హైద్రాబాద్‌లో అదేతేదీలందుఅనగా 20 నుండి 30 సెప్టెంబర్ వరకు నిర్వహింపబడగలదు

యూనియన్ తరపున శ్రీయుతులు కె రాజమల్లు కె రాజలింగు (కార్యదర్శులు) ఒప్పందంపై సంతకాలుచేశారు ఒప్పందం కుదరటానికి మూడురోజులు ముందుగా కాండూరుకాలరీవర్కర్సు యూనియన్ ప్రతినిధులు యిక్కడకు వచ్చి ఎంగ్లేరేడి కాలరీస్ వర్కర్సు యూనియన్ ప్రతినిధులతో చర్చించి జాయింటుగా కంపెనీతో చర్చల్లో పాల్గొనడం జరిగింది—

రెండు కార్మిక సంఘాలు వేరు వేరు కేంద్ర సంఘాలకు అనుబంధించి యున్నప్పటికీ ఉమ్మడి సమస్యలపైన పరస్పర సహకార భావంతోను పరస్పర సహకారభావంతోను పని చేయటంవల్ల ఎగ్రిమెంటు సంతృప్తికరంగా కావటానికి ఎంతో తోడ్పడింది—

గత నెలరోజులుగా కంపెనీ తరపున శ్రీ కె-ఎల్— కరవాండే (డిప్యూటీ జనరల్ మేనేజరు జూనియర్) శ్రీ యన్— భాస్కరాచారి (పర్సనల్ మేనేజరు) యూనియన్ తరపున ఉపాధ్యక్ష కార్యదర్శులతో పాటు సహాయ కార్యదర్శి శ్రీయం—కొమరయ్యగారు సంప్రతింపుల్లో పాల్గొన్నారు—

నవీన రకముల అందమైన డిజైనులతో
ఫైవ్‌స్టార్
FASHIONS

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ శాఖ

చిట్ టెండరు నోటీసు

పనిపేరు - బుడమేరు మళ్లింపు కాలువకు 60 220 మైలులో స్లైసు ఆక్వడక్టు నిర్మింపట

పైన ఉదాహరించిన పనికి సీలుచేసిన టెండర్లు యల్ యస్ ఇంట్రాక్టు ఫారములో విజయవాడ సర్కిలు సూపరింటెండింగు యింజనీరు వారిచే వారిఆఫీసులో ది 16-10-1957 నేదిన సాయంత్రం 4 గంటలవరకూ తీసుకొనబడును మిగతా వివరములకు సూపరింటెండింగు యింజనీరువారికి దరఖాస్తు పెట్టుకొనవలయును

1 టెండరు ఫారముల ఖరీదు	రూ 5 10
2 ప్రథమ ధరావతు	రూ 2700 లు
3 అదనపు ధరావతు	రూ 2700 లు
4 టెండరు డాక్యుమెంట్లకు దరఖాస్తు ఆఖరు తేది	ది 9-10-1957

సి కృష్ణారెడ్డి
సూపరింటెండింగు యింజనీరు
విజయవాడ సర్కిల్

నాగార్జునసాగర్ ప్రాజెక్టు డామ్

టెండర్ నోటీసు నెం 48/57

ఈ క్రింద చూపిన వస్తువుల సప్లయి చేయుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్టోర్స్ డివిజన్ నెం 2 నాగార్జునసాగర్ ప్రాజెక్టు బర్కత్‌పురా హైదరాబాద్ వారు 10-10 57 తేదీ సా॥ 2-0 గం॥ అందునట్లు సీల్డుకోట్స్ కోరుచున్నారు

1 1 ప్లాస్టిక్ పైప్ ట్రాన్స్‌పరెంట్—పైప్ 50 అడుగుల పొడవు హెవిగేజి ప్రాపర్ ఫిటింగ్‌తో జి ఐ ఎ పైపుకు కలుపుటకు	4 (నాలుగు)
2 1½ ప్లాస్టిక్ పైప్ ట్రాన్స్‌పరెంట్ పైప్ 50 అడుగులపొడవు హెవిగేజి ప్రాపర్ ఫిటింగ్‌తో జి ఐ ఎ పైపుకు కలుపుటకు	8 (నాలుగు)

20-9-57 బ్రహ్మాండమైన విడుదల

దేశాభిమానముగల ప్రతివారు తప్పక చూడండి

అనుపమ వారి

ఎం.ఎల్.ఎ

(తెలుగు)

తా॥ సావిత్రి సూర్యకళ, గిరిజ జగ్గయ్య గుమ్మడి రమణారావు నిశీథ రమణమూర్తి ఋష్యేంద్ర

సంగీతం పెండ్యాల దర్శకత్వం తిలక్

ఒకే పర్యాయము

సాగర్ & ప్యారమౌంట్

హైద్రాబాదు సికింద్రాబాదు

మరియు మార్కండేయ వరంగల్

Trupti విజయ విడుదల

తగ్గింపు ధరలపై

"మిస్ మమ్మి"

సూర్ మహల్ ఫోన్ నెం 66667

Tahir గోల్‌నాక అంబర్‌పేట్ రోడ్

అద్భుతమైన 6 వ సంచికార్యము

అక్కచెల్లెళ్ల ఆత్మగౌరవము

రంగులో తొలిసారిగా స్త్రీల మనోరాజ్య శిబిరం

నరసూ

భలే

తారాగణం ఎన్ టి

దర్శకత్వం

సంగీత

రాజేశ్వర్

సికింద్రాబాదు

మరియు లక్ష్మి - వరం

(Cima)



ఆ క్షను

తాకట్టు పెట్టబడిన బంగారు నగల అక్షను

శనివారము 21 వ సెప్టెంబరు తేదీన 12-30 గంటలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాదులో శ్రీ బి వెంకట రామారెడ్డి గారు B A మార్కెటు సూపరింటెండెంటు గద్వాల వారికి చెందిన ఒక 21½ తులముల ఒరువుగల బంగారు వడ్డాణము అక్షను జేయబడును.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్-(ద) 17-9 57 } సి. హెచ్ ఉమామహేశ్వరరావు ఏజంట్

దసరా & దీపావళికి

స్వర్ణావకాశము

గొప్ప తగ్గింపు

అమ్మకము

సెప్టెంబరు 16 వ తేదీ సోమవారము నుండి అక్టోబరు 3 తేదీ వరకు

ఫాషన్స్

(6358) సికింద్రాబాద్

ధరలు చాలా తగ్గించబడినవి

కొత్తగా వచ్చిన వస్త్రములు

చీరలు - సిల్కులు - సూటింగులు

(A A)

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ శాఖ

[illegible] ఒడ్డుమేరు మళ్ళింపు శాఖవారు మొగదల ఒడ్డుమేరునకి అడ్డముగా రెగ్యులేటరు నిర్మించుట

[illegible] ఉదాహరించిన పనికి సీలుచేసిన టెండర్లు ఎల్ ఎస్ కంట్రాక్టులో విజయవాడ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరువారిచే వారి తి 18-10-1957 తేదీ సాయంత్రం గం॥ 4-00 ల వరకూ తీసుకు[illegible] మిగతా వివరములకు సూపరింటెండింగు ఇంజనీరుగారికి దరఖాస్తు[illegible]

[illegible] ఫారముల ఖరీదు	రూ 10-16
[illegible] ధరావత్తు	రూ 8 800
తరవాత ధరావత్తు	రూ 8 800
టెండరు షెడ్యూల్లు నిమిత్తం ధరఖాస్తుకు ఆఖరు తేదీ	9-10-1957

సం ని కృష్ణారెడ్డి

సూపరింటెండింగు ఇంజనీరు విజయవాడ సర్కిల్

రేపు సా॥ 6-30 గం॥ నుండి గొప్ప విడుదల

ఎస్ ఫిల్మ్స్

జీవన్ సాతి *



తా॥ అశోక్‌కుమార్, ఉషాకిరన్, అనూప్‌కుమార్, అమర్‌నాథ్ షమ్మి ధుమల్, (న్యూఢిల్లీఫేమ్)

దర్శకత్వం ఆర్ ఎస్ తార

సంగీతం బులోసరాని

ప్రభాత్ చిత్రా

హైదరాబాదు, సికింద్రాబాదు

మయూ ప్రకాష్ గుల్బర్గా

త్వరలో ఫిల్మ్ ఎక్సేంజ్ విడుదల

భారత దేశంలోని పర్వత విశ్రాంతి కేంద్రాలు

డార్జిలింగ్ (పశ్చిమ బెంగాల్) డార్జిలింగ్ విశ్రాంతి కేంద్రం యొక్క దృశ్యం ఇది అన్ని విశ్రాంతి కేంద్రాల లోకి సుందరమైనదని పేరు పొందింది హిమాలయ పర్వత శ్రేణులు ప్రపంచంలోని చాల ఎత్తయిన శిఖరాలు ఈ కేంద్రం యొక్క సౌందర్యాన్ని ఇనుమడింప చేస్తున్నాయి హిమాలయ ప్రాంతపు అనేక రకాల జంతువులు పక్షులు ఈ ప్రాంతంలో ఎక్కువగా కనిపిస్తాయి

మెట్రిక్ అనంతర హిందీ విద్య

భారత ప్రభుత్వ స్కాలరు షిప్పులు

హైద్రాబాద్ సెప్టెం 17

హిందీ వాడుక భాష గాలేని రాష్ట్రాల విద్యార్థులకు మెట్రిక్యులేషనుకు పై తరగతులలో హిందీ అభ్యసించడానికి 1957-58 సంవత్సరానికి భారత ప్రభుత్వం కొన్ని స్కాలర్ షిప్పులు మంజూరు చేసింది ఆంధ్రప్రదేశ్‌లోని ఆంధ్ర ప్రాంతానికి చెందిన విద్యార్థుల దరఖాస్తులు వారి విద్యాసంస్థల అధిపతులద్వారా హైద్రాబాదులోని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డైరెక్టరుకు 1-10-1957 నగానీ అంతకులోగా గానీ చేరాలి ఇంటర్మీడియేట్ గ్రాడ్యుయేట్ లేక ప్రీయూనివర్సిటీ తరగతి తరువాత మూడేండ్ల డిగ్రీకోర్సు-పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులకు యీ స్కాలర్ షిప్పులు లభించగలవు మొదటి రెండు కోర్సుల విషయంలో హిందీ అభిమాన విషయంగా విద్యాభ్యాసం చేయాలి డాక్టరేటుకు స్కాలర్ షిప్‌లు ఇవ్వబడవు వివిధ కోర్సులలో యీ స్కాలర్ షిప్పులు పొందుటకు అవసరమైన కనీస అర్హతల వివరాలు -

1 ఇంటర్మీడియేటు లేక ప్రీయూనివర్సిటీకోర్సు-హిందీలో నూటికి 55 మార్కులతో మెట్రిక్యులేషనులో ద్వితీయ శ్రేణి

2 బి ఎ బి ఎ-ఆనర్స్ లేక 3 ఏండ్ల డిగ్రీకోర్సు - హిందీలో నూటికి 55 మార్కులతో ఇంటర్మీడియేటు లేక సెకండరీ పరీక్షలో ద్వితీయ శ్రేణి

3 ఎం ఎ హిందీ-హిందీలో నూటికి 55 మార్కులతో బి ఎ బి ఎ ఆనర్స్‌లలో ద్వితీయ శ్రేణి

స్కాలర్ షిప్ వివరాలు -1 ఇంటర్మీడియేటు ప్రీయూనివర్సిటీ కోర్సు మూడేండ్ల డిగ్రీకోర్సు ప్రథమ సంవత్సరం హిందేతర రాష్ట్రాల్లో విద్యాభ్యాసానికి నెలకు రు 60 లు హిందీ రాష్ట్రాల్లో విద్యాభ్యాసానికి నెలకు రు 80 లు

2 బి ఎ బి ఎ ఆనర్స్ 3 ఏండ్ల డిగ్రీకోర్సు ద్వితీయ తృతీయ సంవత్సరాలు హిందేతర రాష్ట్రాలలో విద్యాభ్యాసానికి నెలకు రు 75 లు హిందీ రాష్ట్రాల్లో విద్యాభ్యాసానికి నెలకు రు 105 లు

3 హిందీ ఎం ఎ - హిందేతర రాష్ట్రాలలో విద్యాభ్యాసానికి నెలకు రు 100 లు హిందీ రాష్ట్రాలలో విద్యాభ్యాసానికి నెలకు రు 125 లు

సుల్తాన్‌బజార్ మ్యూజిక్ సర్కిల్

హైద్రాబాద్ సెప్టెం 17

ఆదివారం 15 వ తేదీ సర్కిల్ సమావేశం ప్రో॥ వాసుదేవ్ అయ్యంగార్ ఇంట జరిగినప్పుడు ఇటీవల హైద్రాబాద్ ఆల్ ఇండియా రేడియో వారి చే ఢిల్లీ ఆల్ ఇండియా రేడియో మ్యూజిక్ పోటీలో ఎన్నుకోబడిన కుమారి అశాలత కుల్‌కర్ణి చక్కగా పాడింది తరువాత శ్రీమతి కమలాబాయి పోత్‌దార్ శ్రీమతి నరహరి వాసుదేవ్ మున్నగువారు పాడారు శ్రీ శ్యామసుందర్ ధిల్రు బాగాయించారు

శ్రీ కశ్వినర్ శ్రీ ఎ ఎ సారథి వందన సమర్పణం గావించారు

సైఫాబాదు సైన్సు కళాశాల

హైద్రాబాద్ సెప్టెం 17

సైకళాశాల తెలుగు సారస్వత సమితి ఎన్నికలు 12-9-1957 నాడు జరిగినవి శ్రీ ఎ రాధాకృష్ణ అధ్యక్షుడుగను శ్రీ యం రఘురామాచార్యులు ఉపాధ్యక్షుడుగను శ్రీ కె హనుమంతరావు కార్యదర్శి శ్రీ జి వి రామచంద్రము సహాయ కార్యదర్శిగాను ఎన్నుకొనబడిరి



ఎల్లాంగ్ (అస్సాం)- ఎల్లాంగు విశ్రాంతి కేంద్రం కాసీ జయంతీయపర్వతాలలో వున్నది ఇది అస్సాం రాష్ట్రానికి రాజధాని ప్రపంచమంతటిలోను అత్యధిక వర్షపాతం పడే చిరపుంజీ దీనికి 30 మైళ్ళ దూరంలో వున్నది

కాశ్మీర్ పై అన్ని దేశాలూ తటస్థ వైఖరిని అవలంబించాలని నూన్

లండన్ సెప్టెం 17

కరాచీనుండి న్యూయార్కు వెడుతూ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ ఫిరోజ్‌ఖాన్ నూన్ నిన్నరాత్రి విమానంలో లండన్ చేరారు సెప్టెంబర్ 24వ తేదీన ఐక్యరాజ్యసమితిలో కాశ్మీర్ వివాదంపైచర్చ జరిగినప్పుడు పాల్గొనే నలుగురు సభ్యులుగల పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి ఆయన నాయకత్వం వహిస్తారు

భద్రతా మండలినుండి సానుభూతికరమైన ఫలితాన్ని ఆశిస్తున్నారా అని ప్రశ్నించగా తమ కేసు చాల బలమైనదని తాను ఆశిస్తున్నాననీ అయితే అట్టి ఆశాభావం తెలివైనదని కాదనీ ఆయనన్నారు

కాశ్మీర్ వివాదంపై ఏ దేశమూ పక్షపాతాన్ని వహించాలని తాము కోరడంలేదనీ ప్రతిదేశమూ తటస్థ వైఖరిని అవలంబించాలని కోరుకొంటున్నామనీ ఆయనన్నారు

తిరిగి అమెరికా అణుప్రయోగాలు

కూడదని జపాన్ విజ్ఞప్తి

టోక్యో సెప్టెం 17

వచ్చే సంవత్సరం ప్రారంభించ నిర్ణయించిన అణుప్రయోగాల్ని విరమించుకోవలసిందిగా జపాను నేడు అమెరికాకు విజ్ఞప్తి చేసింది

ఇక్కడి అమెరికా రాయబారికి జపాన్‌ప్రధాని కిషి అందజేసిన లేఖలో జపాన్ ప్రజల వాంఛితాలకు విరుద్ధంగా అమెరికా ప్రభుత్వం యింకా అణుప్రయోగాల్ని జరుపు తుండటం విచారకరమని అందు పేర్కొనబడింది

ఆ అణుప్రయోగ ప్రాంతం జపానుకుదగ్గర కావడం మరింత ఆందోళనకరమని పేర్కొనబడింది

తిరుమల తిరుపతి దేవస్థానం

ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ బహిరంగ సభ

తిరుపతి సెప్టెంబర్ 17

18-9-1957 శుక్రవారం సా॥ 6 గం॥ తిరుపతి కొత్తకోనేటివద్ద తిరుమల తిరుపతి దేవస్థానం ట్రాన్స్‌పోర్టు వర్కర్సు యూనియన్ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగినది యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ యమ్ వెంకటస్వామి గారు అధ్యక్షత వహించారి 3000 పైగా ప్రజలు హాజరైరి

ఆంధ్ర మోటారు వర్కర్సు ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జోస్యభట్ల సత్యనారాయణ గారు మాట్లాడిరి నేటి భారత దేశంలో సామ్యవాద అనుకూల వాతావరణ అభివృద్ధిని తెలియజేస్తూ ఇటువంటి పరిస్థితులలో తిరుపతిలో కార్మిక సంఘముల స్థాపననుగురించి వివరించిరి మోటారు కార్మికుల యెడల దేవస్థానం అధికారులు అవలంబించు నిరంకుశ వైఖరి స్వల్ప కారణములతో కార్మికులను పని నుండి తొలగించుట కార్మికుల నుండి విపరీతముగా వందల వేల రూపాలు కొట్టి జరిమానాలు రికవరీలు తదితర అన్యాయములను పోదాహరణముగా వివరించిరి పై అన్యాయములను అరికట్టుటకు కార్మికులు చేసిన గత రెండు మాసముల దీర్ఘకృషి ప్రభుత్వంలోని జాప్యం వలన సమస్యలు తీవ్రరూపం దాల్చడం గురించి వివరించిరి ఇట్టి పరిస్థితులలో కార్మికులకు సమ్మెచేయడం తప్ప గత్యంతరం లేదని విశదీకరిస్తూ పట్టణంలోని పెద్దలుకాని ప్రభుత్వంకాని యీవివాదాన్ని సామరస్యపూర్వకంగా పరిష్కరించి బ్రహ్మోత్సవము నకు వచ్చు యాత్రికులకు యిబ్బంది కలుగకుండా చూడవలెనని

విజ్ఞప్తి చేసిరి

శ్రీ యమ్ శ్రీనివాసాచారి మాజీ మునిసిపల్ అధ్యక్షులు శ్రీ కె వెంకటస్వామి బి ఎ ఎల్ ఎల్ శ్రీ యం వి రమణరావు శ్రీ కె కృష్ణారెడ్డి బి ఎ ఉపన్యసించిరి

లేఖావళి

వరకట్న నిషేధబిల్లు

ఆర్యా!

మన సమాజములో వరకట్న దురాచారం నానాటికీ పెరిగి నేటికి విషమ రూపం దాల్చింది అనేక పచ్చని సంసారములు యీదురాచారానికి బలియగుచున్నవి మనోవ్యథతో చాలమంది ఆత్మహత్యలకు సయితం సిద్ధపడుచున్నారని చెప్పుట అతిశయోక్తిగానే రదు నిజముగా ఆలోచించిన యీ దురాచారపు దురంతములకు అంతు లేదు

ఎట్టి దురాచారము నైనను ప్రజాప్రభుత్వ సమైక్య కృషివల్ల రూపుమాపుట సులభము ప్రభుత్వమువారు శాసన రూపములో చేసిన దానిని ప్రజలు శిరసావహించుట ప్రజల విద్యుక్త ధర్మము సంఘములోగల దురాచారములను నిషేధించుచూ శాసనములుచేయుట ప్రభుత్వ విద్యుక్త ధర్మములలో యొకటి

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు ది 24-9-56న ఆంధ్ర రాష్ట్ర శాసనసభలో వరకట్న నిషేధబిల్లు ప్రవేశపెట్టి యున్నారు శాసనసభవారు ఆ బిల్లుపై ప్రజాభిప్రాయము సేకరించగా అత్యంత అనుకూలముగా యున్నది బిల్లును బలపర్చుచూ పదివేల మంది సంతకములు చేసిన మహజరును స్నేహలతావరకట్న నిషేధ సంఘం శాసనసభవారికి అందజేసినది తదుపరి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి అధ్యక్షతన పదిహేనుగురు శాసనసభ్యులతో సెలక్టు కమిటీ ఒకటి వేయాలని ది 17-8-56న ఆంధ్ర రాష్ట్ర శాసనసభలో తీర్మానించిరి ఆ కమిటీవారు ది 14-9-56న విజయవాడలో సమావేశమై బిల్లును పరిశీలించిరి ఆ సందర్భంలో స్థానిక మహాసంఘాలవారు తదితర సంస్థలవారు బిల్లును తక్షణమే శాసనం చేయవలసినదిగా కోరుచూ మహజర్లు సమర్పించిరి

కట్నము ఇచ్చినవారికి పుచ్చుకొన్నవారికి ఇవ్వడాన్నిగాని పుచ్చుకోడాన్నిగాని ప్రోత్సహించిన వారికి ఆరు నెలల వరకూ జైలు శిక్ష వెయ్యి రూపాయలవరకూ జరిమానా విధించవలయునని బిల్లులోగల అంశములను సెలక్టు కమిటీవారు ఆమోదించినట్లు తెలియవచ్చినది

కాని బిల్లు యింతవరకూ శాసన రూపంలో రాలేదు నేను ది 6-12-56న హైదరాబాదులో శాసనసభ కార్యదర్శిగారిని కలుసుకొని బిల్లు విషయమై ప్రస్తావించగా త్వరలో నే శాసనసభలో తీర్మానం కాగలదని చెప్పినారు బిల్లును ప్రతిపాదించిన శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావుగారు శాసన సభాధ్యక్షులైనందున బిల్లు శ్రీమతి అమ్మన్న రాజాగారు తీసుకుంటారని ఆమధ్య వినవచ్చినది వరకట్నం ముఖ్యముగా స్త్రీ సమస్య కాబట్టి శ్రీమతి అమ్మన రాజాగారి విషయంలో పట్టుదలతో పనిచేస్తారని ఆశించాం కాని మరల యింతవరకూ దాని ప్రస్తావనే మళ్ళీ శాసనసభలో రాలేదు బిల్లు ప్రవేశపెట్టి అప్పుడే రెండు సంవత్సరములు అయినది ప్రజాప్రభుత్వములో ప్రజాభిప్రాయం అనుకూలంగా యున్నబిల్లును యింత కాలం శాసనం చేయకుండా యుంచటం ఎంతైనా శోచనీయం ఇప్పటికైనా శాసనసభవారు ప్రభుత్వము వారు ప్రజాందోళనమును గుర్తించి వెంటనే వరకట్న నిషేధశాసనం చేసి పీడిత కుటుంబాలను రక్షించ గలందులకు వినయ పూర్వకముగా మనవి చేయుచున్నాను

ఇట్లు

విజయవాడ 17-9-57 } తలగడదీవి శ్రీరామారావు

5వ అఖిలభారత పోలీస్ సమావేశం

హైద్రాబాద్ సెప్టెం 17

హైద్రాబాద్‌లో నవంబర్ 4నుండి 7వ తేదీవరకు 5వ అఖిలభారత పోలీస్ అధికారుల సమ్మేళనం జరుగుతుంది దీనికి భారత ఇంటలిజెన్స్ బ్యూరో డైరెక్టరు మల్లిక్ హాజరవుతారు ఈ సందర్భంలో జరిగే పోటీలలో 18 రాష్ట్రాలనుండి 600 పోటీదారులు 7 సెంట్రల్ పోలీస్ యూనిట్లు పాల్గొంటాయి రైఫిల్ రివాల్వర్ షూటింగ్ నేరముల పట్టుకొనడం వైర్‌లెస్ ద్వారా సమాచారాన్ని పంపడం అంబులెన్స్ సర్వీస్ ప్రథమ చికిత్స మున్నగు పోటీలు సెంట్రల్ పోలీసు లైన్స్‌వద్ద జరుగుతవి గోషామహల్‌లో నిర్మించబడిన పోలీసు స్టేడియంలో తుది సమావేశం జరుగుతుంది తర్వాత రాష్ట్ర పోలీసువారం జరుపబడుతుంది

ఆంధ్రప్రదేశ్ రాజధానిలో ఇదే తొలిసారి

గొప్పనాటక ప్రదర్శనము-20వ తేదీ శుక్రవారం నుంచి

ముఖ్యమంత్రి శ్రీనీలం సంజీవరెడ్డి సమక్షమున మూడుగంటలసేపు రంజింపచేయు పౌరాణిక తెలుగునాటకము సా॥ గం॥ 6-30 లకు

చిత్రార్జున

(తెలుగు)

★ సూర్యకుమారి బృందమువారి సమర్పణ

జమ్‌రుద్ మహల్, హైద్రాబాదు

ప్రవేశరుసుము రు 10, 5, 4, 3, 2-2-0, 1-2-0.

శుక్రవారము సాయంత్రం గం॥ 6-30 ఒక ప్రదర్శనము

శని ఆదివారములలో సాయంత్రం గం॥ 6-30 మరియు 9-30 లకు రెండే ప్రదర్శనములు.

ఇంపైన 8 వ సంయుక్త వారము

అంధ్ర ప్రదేశ్ అంతటా విజయభేరి మ్రోగించుచున్న ఉత్తమ పౌరాణిక చిత్రం

శ్రావ్యమైనసంగీతము ఇంపైన పాటలతో అందరిని ఆకర్షించుచున్నది

నేడే చూడండి!

అశ్వరాజ్ వారి

వినాయక చవితి

[తెలుగు]



తా॥ యన్ టి రామారావు, గుమ్మడి, ఆర్ నాగేశ్వరరావు, జమున, కృష్ణకుమారి సూర్యకళ,

దర్శకత్వం సముద్రాల సంగీతం ఘంటసాల

రహత్ మహల్ ప్యారడైజ్ చౌదరి

హైద్రాబాదు సికింద్రాబాదు వరంగల్

(Cima) (పూర్ణ రిలీజ్)

Edited Printed and Published by N Narotham Reddy M A for the Golkonda Publications Ltd at the Golkonda Press Hyderabad